18వ వసంతంలోకి



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



అనంతపురం | శ్రీ సత్యసాయి

శనివారం | 25 జనవరి 2025 | పేజీలు 18



సార్ వస్తారు వస్తారూ.. అన్నట్లుగానే ఆయన విధి నిర్వహణ అంతా చేసిన ప్రతి చోట దోపిడి పర్వం సాగింది. సారు కూడా చూడడానికి చాలా అమాయకుడిగా కనిపిస్తాడు. నటనలో కమలహాసన్ ను మించి పోతున్నాడు. చిత్ర రంగంలో రకరకాల వేషాలతో ఆ సినీ హీరో అక్కడ ప్రేక్షకులను మెప్పిస్తుంటే ఈ కథనంలోని మన లక్కీ భాస్కర్ (మేము పెట్టిన మారుపేరు) కుటుంబాన్ని మెప్పించేందుకు విలాస జీవితం గడిపేందుకు తొక్కని అడ్డదారులు లేవని స్పష్టంగా గత కథనంలోనే వివరించాము.

# మిషన్ సుందర్..!

## అడ్డపు విధులతో రూ. కోట్లు వెనకేసి

- ఆ ఒక్క తప్పుడు పనికే రూ.70కోట్లు సొంత ఖాతాలోకి
- రాయలసీమ వ్యాప్తంగా పలుచోట్ల లెక్కకు మించిన ఆస్తులు
- ఆ జిల్లాలో ఆ సర్వే నెంబర్ పై ఏపీ ఇంటెలిజెన్స్ ఆరా..
- దొంగ సొమ్ము కావడంతో ఫిర్యాదుకు మత పెద్ద వెనకడుగు
- ఇది ఆ సబ్ రిజిస్టర్ లక్కీ భాస్కర్ లో కొత్త ట్విస్ట్

**373 సర్వేనెంబర్**



**4.70 ఎకరాలు**



ఆ దొంగ రిజిస్ట్రేషన్ కు సంబంధించిన నకలు డాక్యుమెంట్లోని ఒక పత్రం

(మేజర్ న్యూస్ నెట్వర్క్) : జనవరి 17 2025న ఆ సబ్ రిజిస్టర్ లక్కీ భాస్కర్ అంటూ 'మేజర్ న్యూస్' ప్రచురించిన కథనానికి అనూహ్యమైన స్పందన లభించింది. ఈ కథనంలోని సర్వే నెంబర్ 373, 4.70 ఎకరాల భూమిని తప్పుడు డాక్యుమెంట్లతో లేని భూమిని ఉన్నట్లుగా ఓ మత పెద్దకు చేసిన మోసాన్ని, ఆ మోసపోయిన వారు ఫిర్యాదు చేయకుండా వెనుతిరిగిన వైన్యాన్ని పాఠకులకు ఉన్నతంగా ఉన్నత అధికారులకు చక్కగా వివరించాము. ఈ కథనంపై కూడా ఏపీ ఇంటెలిజెన్స్, నిఘా విభాగం అధికారులు ఆరా తీసినట్లు తెలిసింది. అయితే ఆ కథనంలో స్పష్టమైన




మిగతా 4లో

## అరాచక శక్తులపై
# పోరాడిన ధీరుడు పరిటాల రవి



- పరిటాల రవి 20వ వర్ధంతి సందర్భంగా జనసంద్రంగా వెంకటాపురం
- పరిటాల ఘాట్ వద్ద కుటుంబ సభ్యుల ఘన నివాళులు
- 3 రాష్ట్రాల నుంచి వేలరాదిగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు వెంకటాపురం వచ్చిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ, ఇతర ముఖ్య నాయకులు
- భర్తను తలుచుకుని కన్నీరు పెట్టుకున్న పరిటాల సునీత
- ఈ నేల ఉన్నంత వరకు పరిటాల రవి పేరు ఉంటుంది.. పరిటాల సునీత
- మరో వందేళ్ల వరకు పరిటాల రవి పేరు నిలబడేలా చూస్తాం.. శ్రీరామ్

**రామగిరి మేజర్ న్యూస్:** 20ఏళ్లైనా చెక్కు చెదరని అభిమానం.. ఆ ఆరు అక్షరాల పేరు, గంభీరంగా కనిపించే ఫోటో చూడగానే ఉప్పొంగే ఉద్వేగం.. ఏ నోట విన్నా మా అన్న అంటూ ప్రేమగా చెప్పుకునే అనురాగం.. ఇదీ రామగిరి మండలం వెంకటాపురంలో శుక్రవారం కనిపించిన దృశ్యాలు. మాజీ మంత్రి, టీడీపీ నాయకుడు పరిటాల రవి 20వ వర్ధంతి వేలాదిమంది అభిమానుల మధ్య జరిగింది. రవి స్వగ్రామం వెంకటాపురం జనసంద్రంగా మారింది. ముందుగా పరిటాల కుటుంబ సభ్యులు ఘాట్ వద్దకు వచ్చి ఘనంగా నివాళులర్పించారు. పరిటాల రవి ఘాట్ ను వివిధ రకాల పూలతో అందంగా అలంకరించారు. రవి సతీమణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, రవి కుమారుడు పరిటాల శ్రీరామ్ తో పాటు ఇతర కుటుంబ సభ్యులు ఘాట్ వద్ద పూజలు చేసి.. ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వేలాదిగా తరలివచ్చిన అభిమానులను పలకరిస్తూ ముందుకు సాగారు. వర్ధంతికి తరలివచ్చిన వారికోసం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. రవిని కీర్తిస్తూ జానపదసంస్కృతిక కార్యక్రమాలు

04

## పరిటాల రవి ఘాట్‌లో నివాళులు అర్పించిన



టీడీపీ జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్

మిగతా 8లో



# ఆట బొమ్మల్లా సమాచార అవగాహన మాధ్యమాలు

- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఇలాఖా లో ఇది పరిస్థితి
- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిర్లక్ష్యానికి నిదర్శనం
- రోజు పర్యవేక్షించినా చర్యలు శూన్యం
- అధికార యంత్రాంగం నిద్రావస్థలో ..
- ప్రజలకు అవగాహన కల్పించడంలో తీవ్ర నిర్లక్ష్యం

అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చేవారికి కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అనేక అంశాల గురించి అవగాహన కల్పించేందుకు లక్షలు వెచ్చిచి టీవీలను అందించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అధికార దర్పాన్ని వినియోగించుకుంటున్న అధికారులు వాటిని వినియోగించుకోవడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రభుత్వ పథకాలు

మిగతా 3లో

## తాడిపత్రిలో ఆగని
# ఇసుక బకాసురులు

జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకమైన నియోజకవర్గం తాడిపత్రి నియోజకవర్గం. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అనేక నియోజకవర్గాలలో తాడిపత్రి ప్రాంతానికి ప్రత్యేకత ఉంది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కూడా వైయస్సార్ సీపీకి చెందిన నాయకుల ఇసుక బకాసురులు తమ ఇసుక మాఫియాను కొనసాగిస్తున్నారు. గత ఐదేళ్ల కాలంలో యథేచ్ఛగా ఇసుక దోపిడీకి పాల్పడిన వారు కోట్లను కొల్లగొట్టారు.



- వైయస్సార్సీపి నాయకుల ఇసుక మాఫియా ఆగడాలు
- ఇసుక దోపిడీకి పాల్పడుతున్న వైఎస్ఆర్సిపి నేతలు
- చోద్యం చూస్తున్న పోలీసులు మైనింగ్ అధికారులు
- కొత్త ఏఎస్పీ అయినా అడ్డుకట్ట వేసేనా.....



మల్లేష్ రెడ్డి ఇసుక డంప్ శివశంకర్ రెడ్డి గ్రానైట్ ఫ్యాక్టరీ వెనకాల

మిగతా 2లో



**అనంతపురం మేజర్ న్యూస్ :** దీంతో మరోసారి ప్రస్తుత కూటమి ప్రభుత్వం లోను తమ ఆగడాలను కొనసాగిస్తూ అలవాటు పడిన ప్రాణం తన అలవాటును మార్చదని తీరుగా వారు వ్యవహరిస్తు న్నారు. దీనికోసం అధికారులకు ప్రతినెల మామూళ్లను అందించి ఈ వ్యవహారాన్ని కొనసాగి స్తున్నారని తీవ్రమైన విమర్శలు వినిపి స్తున్నాయి. యదేచ్ఛగా ఇసుక దోపిడీ చేసి పగలు ట్రాక్టర్లతో మూతపడిన గ్రానైట్ ఫ్యాక్టరీలు, నాపరాల ఫ్యాక్టరీలు, సిమెంట్ బ్రిక్స్ ఫ్యాక్టరీలలో పగటిపూట ట్రాక్టర్ల సహాయం తో డంపు చేస్తున్నారు. డంపు చేసిన ఇసుక ను రాత్రి సమయాలలో టిప్పర్ల సహాయం తో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. వారి ఆగడాలను అరికట్టే వారే లేకపోవ డంతో వారి వ్యవహారం అత్యంత చాకచక్యంగా కొనసాగుతోందని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి.



ఆలూరు రోడ్డు సిమెంట్ బ్రిక్స్ ఫ్యాక్టరీలలో

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

### ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం



కుందుర్పి, మేజర్ న్యూస్ : విద్యార్థులు అన్ని రంగాలలోనూ రాణించాలని శ్రీరాధాస్వామి విద్యాలయం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీలరాజు పేర్కొన్నారు. మండల కేంద్రమైన కుందుర్పిలో శ్రీరాధాస్వామి విద్యాలయంలో జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీలరాజు అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ నేటిపోటీ ప్రపంచమైన కంప్యూటర్ సమాజంలో అత్యున్నత స్థాయిలోనూ మహిళలు ముందడుగు వేయడం చాలా సంతోషకరమన్నారు. ఆడ, మగ తేడా లేకుండా ప్రతి తల్లిదండ్రి ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించాలన్నారు. నేడు ఢిల్లీ నుండి గల్లీ దాకా అన్ని పదవుల్లోనూ, అన్ని రకాల ఉద్యోగులలోను మహిళలు ఉండడం గర్వించదగ్గ అంశం అని, కుందుర్పి గ్రామ పంచాయతీ సర్పంచ్, మండల పరిషత్ అధ్యక్షురాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులతో పాటు దేశ మొట్టమొదటి పౌరురాలైన రాష్ట్రపతి వరకు మహిళలు ఉండడం చాలా సంతోషకరమన్నారు. ప్రతి బాలిక ఉన్నత చదువులు చదివి గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యామిని, సౌమ్య, తేజస్విని, శిల్ప, ఉమాదేవి, కేరళ ఉపాధ్యాయులు అంకోల చిన్ను, స్నేహ సిబ్బంది రంగనాయకులు, మారుతి, దిలీప్ హనుమంతరాయుడు, లక్ష్మణమూర్తి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గవి మఠం 6వ పీఠాధిపతుల 79వ పుణ్యారాధన



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠంలో శ్రీశ్రీ యాదవ గిరి శూన్య సింహాసనాదీశ్వర శ్రీశ్రీ జగద్గురు చన్న బసవ రాజేంద్ర మహా స్వాములు, గవి మఠం ఆరవ పీఠాధిపతుల 79వ పుణ్యారాధన పూజా కార్యక్రమాన్ని గవి మఠం సహాయ కమిషనర్ రాణి పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గవి మఠం ఆరవ పీఠాధిపతి చెన్న బసవ రాజేంద్ర స్వాముల 79వ పుణ్యారాధనను పురస్కరించుకొని గవి మఠం ఏజెంట్ రాజన్న గౌడ్ పీఠాధిపతుల సమాధి వద్ద ప్రత్యేక పూజలు ఆచరించారు. ఈ సందర్భంగా పీఠాధిపతుల బోధనలను భక్తులకు వివరించారు. అంతకు ముందు వేకువ జామునే అర్చకులు విరుపాక్షి ఆధ్వర్యంలో గవి మఠంలో వెలసిన గవి సిద్దేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు జరిపారు. సిద్దేశ్వర స్వామికి రుద్రాభిషేకం, బిల్వార్చన, పంచామృతాభిషేకం తదుపరి విశేష పూజలు ఆచరించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సంఘం సభ్యులు నీలకంఠ, గవి మఠం సిబ్బంది గోపాలకృష్ణ, నారాయణస్వామి, వెంకటేశులు, రఘు, కరిబసీ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిటాల రవి 20వ వర్ధంతి సందర్భంగా నాయకుల ఘన నివాళులు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణము నందు కసాపురం రోడ్డు నందు ఉన్న పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం నాయకుడు పరిటాల రవీంద్ర వర్ధంతి సందర్భంగా నాయకులు ఘన నివాళులు తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి తీరని లోటు పరిటాల రవీంద్ర అని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భూస్వాములు ఫ్యాక్షనిస్టులను ఎదిరించి ప్రజలకు విముక్తి కలిగించిన నాయకుడు పరిటాల రవీంద్ర అన్నారు. నాడు ఎన్టీ రామారావు, నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యేగా, మంత్రిగా రాష్ట్రవ్యాప్తంగా అభిమానులు ఉన్న నాయకుడుఆయన అంటూ నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం గుమ్మనూరు నారాయణస్వామి మాట్లాడుతూ పరిటాల రవీంద్ర మరణం తర్వాత తెలుగుదేశం పార్టీ, అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పరిటాల కుటుంబ సభ్యులకు పరిటాల రవీంద్ర సతీమణి సునీతమ్మను ఎమ్మెల్యేను చేసి మంత్రిని కూడా చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డా బి.ఎస్ కృష్ణారెడ్డి, పత్తి హిమబిందు, మస్తానప్ప, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు కౌన్సిలర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాడిపత్రిలో ఆగని ఇసుక బకాసురులు

▸▸ మొదటి పేజీ తరువాయి

ఒకపక్క నియోజకవర్గ ఎమ్మెల్యే జెసి అశ్మిత్ రెడ్డి, మరోపక్క తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి లు ఇసుక మాఫియాను అరికట్టేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకున్నప్పటికీ వారు తమ ఇసుక దాహాన్ని మాత్రం ఆపడం లేదు. ఈ విషయంలో పోలీసులు మైనింగ్ అధికారులు మామూళ్ల మత్తులో ఉండడంతో వారి వ్యవహారం అత్యంత చాకచక్యంగా కొనసాగుతోందని విమర్శిస్తున్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తాడిపత్రి నియోజకవర్గంలో ఇప్పటికీ పెన్నా నది పరివాహక ప్రాంతమైన సజ్జలదిన్నె, ఆలూరు, చుక్కలూరు, గంగాదేవి పల్లి, ఈ గూడూరు ప్రాంతాలలో యథేచ్ఛగా ట్రాక్టర్లతో ఇసుకను ఆయా మూతబడిన ఫ్యాక్టరీలలో వాటిని దంపుగా ఏర్పాటు చేస్తున్నారని తీవ్రంగా విమర్శిస్తున్నారు. అక్కడి నుంచి జెసిబి లో టిప్పర్ల సహాయంతో ఇతర ప్రాంతాలకు వాటిని యదేచ్ఛగా తరలిస్తున్నారు. వారికి అడ్డుకట్ట వేయాల్సిన పోలీసులు మైనింగ్ అధికారులు వారితో కుమ్మక్కై ఈ వ్యవహారానికి వారు కూడా పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారంటూ తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి.



### ఏఎస్పి అయిన అడ్డుకట్ట వేసైనా

ఇటీవల తాడిపత్రి ప్రాంతానికి నూతనంగా ఏఎస్పి రాహుల్ చౌదరి రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా డి.ఎస్.పి స్థాయి అధికారి ఉన్న ప్రాంతానికి ఏకంగా ఏఎస్పీని నియమించింది. ఆయన ప్రత్యేకంగా ఈ ఇసుక మాఫియా పై దృష్టి పెట్టి వాటికి అడ్డుకట్ట వేయాలని తాడిపత్రి ప్రాంతంలోని ప్రజలు కోరుతున్నారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నేతలు ఈ వ్యవహారంలో పూర్తిస్థాయిలో తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారని దీంతో వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. డంప్ చేసిన స్థావరాలను స్వాధీనం చేసుకొని వాటిని సీజ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## చదువుతోనే అమ్మాయిల సాధికారత సాధ్యం

### రాకెట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : అమ్మాయిల సాధికారత కేవలం చదువుతోనే సాధ్యమని, ఇతర వ్యాపకాలు వద్దని హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ, ప్రధానోపాధ్యాయులు వెంకట్ దాస్ తెలిపారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో రాకెట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్. ఎండి షఫీ మాట్లాడుతూ ప్రతి ఏడాది జనవరి 24వ తేదీ జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించనున్నట్లు గుర్తు చేశారు. ఈ ఏడాది బాలికా దినోత్సవం బాలికల ఉజ్వల భవిష్యత్తు, సాధికారత అనే నినాదంతో జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆయన బాలికల హక్కులు, రక్షణ, వివక్ష, సాధికారిత అంశాల పట్ల బాలికలకు అవగాహన కల్పించారు. లింగ వివక్ష నిర్మూలన, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని సూచించారు. లింగ వివక్ష అనేది కుటుంబంలోనే మొదలై అన్నిచోట్ల కొనసాగుతున్నట్లు వివరించారు. లింగ వివక్ష కారణంగా గర్భిణీ స్త్రీలు కొంతమంది గర్భస్థ లింగ నిర్ధారణ చేయించుకొని భృణహత్యలకు పాల్పడుతున్నారని ఇది శిక్షార్హమైన నేరమని చెప్పారు. కొంతమంది తమ పిల్లలకు బాల్య వివాహాలు చేస్తున్నారని, దీనివల్ల అమ్మాయిల చదువు భవిష్యత్తు పాడవుతాయని తెలిపారు. అమ్మాయిలు బలవంతపు బాలవివాహాలు వ్యతిరేకించాలని, అలాంటివి జరిగితే 1098, 100 మొదలైన టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి సహాయం పొందాలని సూచించారు. ఉపాధ్యాయుని గంగాభవాని, తేజ వాణి మాట్లాడుతూ ఇల్లాలి చదువు ఇంటికి వెలుగని, అమ్మాయిలు చదువు కొనసాగించకపోతే తల్లిదండ్రులు వారికి బాల్య వివాహాల వైపు ప్రోత్సహించే అవకాశం ఉందని గుర్తు చేశారు. అమ్మాయిలు చదువుపై దృష్టి సారించి తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని అవగాహన కనిపించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు శేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెలుగుప్ప పశువైద్యశాల రికార్డులు తనిఖీ చేసిన డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వెంకటేష్



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప స్థానిక పశు వైద్యశాలను ఉరవకొండ డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి. వెంకటేష్, ఆసుపత్రి రికార్డులను ఉచిత పశు వైద్య శిబిరాలను బెలుగుప్ప పశు వైద్యశాల ఆసుపత్రి శుక్రవారం తనిఖీ చేశారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ పశువైద్య శిబిరాలు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, ప్రతి గ్రామంలో ఉన్న పశువులకు, గొర్రెలకు ,మేకలకు కోళ్లకు నట్టల నివారణ మందులు తాగించాలని సిబ్బందికి సూచించారు. పశు వైద్య శిబిరాల్లో సిబ్బంది మొత్తం పాల్గొని విజయవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం రైతు సేవా కేంద్రాలు ఎన్ గుండ్లపల్లి మరియు తగ్గుపర్తి రికార్డులను కూడా పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్, డాక్టర్ స్రవంతి, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉన్నత విద్యతో బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

### జాతీయ బాలికా దినోత్సవం లో ఐసీడీఎస్ సీడీపీఓ పద్మావతి



రాయదుర్గం, మేజర్ న్యూస్ : నేటి ఆధునిక కాలానికి అనుగుణంగా బాలికలు ఇష్టంతో కష్టపడి బాగా చదువుకుని అన్ని రంగాల్లో రాణించాలని ఐసీడీఎస్ సీడీపీఓ ఏ లీలా పద్మావతి పేర్కొన్నారు. పట్టణంలోని రాధాకృష్ణ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం "జాతీయ బాలికల దినోత్సవం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ బాలికలకు జీవించే హక్కు, చదువుకునే హక్కు, ఆరోగ్యంగా ఎదిగే హక్కు ఉందన్నారు. ముఖ్యంగా బాలికలు బాలికల దినోత్సవం ప్రాముఖ్యత గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆడపిల్ల భారాన్ని దించుకోవాలనే నెపంతో కొంతమంది తల్లిదండ్రులు చిన్న వయసులోనే బాల్య వివాహాలు చేయడం వల్ల బాలికల జీవితాలు ఆగమ్యగోచరంగా తయారు అవుతాయన్నారు. బాల్య వివాహం చేసుకోవడం వల్ల జరిగే నష్టాల గురించి ఆమె విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు యశ్వంత్, ఆరోగ్య బోధకులు కేవీఎల్ నారాయణ, ఐసీడీఎస్ సూపర్వైజర్లు ఈశ్వరమ్మ, జ్యోతిలక్ష్మి, అంజనమ్మ తో పాటు అంగన్వాడి వర్కర్లు , పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## బాలికలు చదువులో రాణించినప్పుడే ఉన్నత స్థాయికి ఎదుగుతారు



కనేకల్లు, మేజర్ న్యూస్ : బాలికలు తమ తెలివితేటలు శ్రద్ధతో చదువులో రాణించినప్పుడే తమ భవిష్యత్తు ఉన్నత స్థాయికి ఎదుగుతుందని కనేకల్ సిడిపిఓ అన్నారు. జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా కనేకల్ కేజీబీవీ స్కూల్ నందు జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించారు. ప్రాముఖ్యత, బాలికల హక్కుల గురించి వారి విధుల గురించి మరియు న్యూట్రిషియన్ గురించి విద్యార్థిలకు సిడిపిఓ అవగాహన కల్పించారు. ప్రతి బాలిక ఒక ధ్యేయంతో ఉండాలి అని అది చేరుకొనే వరకు కఠోర శ్రమ చేసి బాలిక శక్తి నిరూపించాల్సిన అవసరం ఉందని తెలిపారు. స్పెషల్ ఆఫీసర్ మంజుల మాట్లాడుతు ప్రభుత్వం అన్నీ సౌకర్యాలు కలిపిస్తుంది కనుక బాలికలు అందరూ ఉపయోగించుకొని బాగా చదువుకోవాలని తెలిపారు. బాలికలు అన్నీ రంగాలలో రాణించాలి దైర్యంగా ప్రతీ సమస్యని ఎదుర్కొనేలా తయారవ్వాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమశాంతి, కేజీబీవీ టీచర్స్, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం చేయొద్దు

### - సర్వసభ్య సమావేశంలో జడ్పిటిసి



కుందుర్పి, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం చేయొద్దని ఎంపీపీ, జడ్పీటీసీలు సూచించారు. మండల కేంద్రమైన కుందుర్పి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కమల నాగరాజు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో లక్ష్మి శంకర్, జెడ్పిటిసి రాధాస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాధాస్వామి మాట్లాడుతూ సమస్యలతో పరిష్కారం కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజల పట్ల అధికారులు నిర్లక్ష్యం లేకుండా వారి సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆట బొమ్మల్లా సమాచార అవగాహన మాధ్యమాలు

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రజలకు జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాల్సిన అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే వేల సంఖ్యలో రోగులకు వారి సహాయకులకు ప్రభలుతున్న అనేక అంశాల గురించి ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాల్సిన బాధ్యత తీసుకొని వాటిని అందించకుండా కేవలం వాటిని ఏర్పాటు చేసి దిష్టిబొమ్మలా మిగిల్చారు.

## నిధులు వృధా

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి పెద్ద సంఖ్యలో టీవీలను కేటాయించారని, వాటిలో ఒకటి చోరీకి కూడా గురైందని అనేక ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో అధికారులు వాటిని సద్వినియోగం చేసుకోవడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఉమ్మడి జిల్లాతో పాటుగా చుట్టుపక్కల జిల్లాలకు చెందిన అనేకమంది ఇక్కడ వైద్య సేవలను పొందేందుకు వస్తారు. వారికి ప్రస్తుతం ప్రభలుతున్న రోగాల గురించి, కుక్క కాటు జరిగిన తరువాత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, అదేవిధంగా గర్భిణీ స్త్రీలు పాటించాల్సిన నియమాలు గర్భం దాల్చిన తర్వాత తీసుకోవాల్సిన అనేక ప్రధానమైన విషయాల గురించి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా దీనిని ఏర్పాటు చేసింది. కానీ ఇక్కడి అధికారులు తమ దర్పాన్ని ప్రదర్శించడంలో చూపే శ్రద్ధ వీటిపై లేకుండా పోయింది. కేవలం తమ అధికారాన్ని చలాయించడానికి మాత్రమే వాటిని వినియోగించుకుంటున్నారు.

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలోనే ఇది పరిస్థితి

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం



అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అత్యంత దగ్గరగా ఉంది. ఆయన జిల్లాకు విచ్చేసిన ప్రతిసారి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మీద నుంచే వెళ్తారు. ఆయన కేంద్ర ప్రభుత్వ పార్టీకి సంబంధించి జాతీయ కార్యదర్శిగా కూడా వ్యవహరిస్తున్నారు. అలాంటి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆసుపత్రికి ప్రజలకు అవగాహన కల్పించే అంశంతో కూడిన విషయాలను ప్రజలకు తెలియజేయడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారనేది ప్రశ్నార్థకంగా మారింది. వారంటే లెక్కలేని తనంతోనే ఇలా వ్యవహరిస్తున్నారంటూ తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి.

## దిష్టిబొమ్మల్లా తయారు చేశారు

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ప్రధాన విభాగాలలో పెద్దపెద్ద టీవీలను ఏర్పాటు చేశారు. కానీ అవి ఉలకవు పలకవు. కేవలం దిష్టిబొమ్మల మారి అవి ఎప్పుడు చోరీకి గురి అవుతాయో అనే భయాందోళన తప్ప వేరేది ఏమీ లేదు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చోరీలు జరుగుతున్న నిత్యం ఏదో ఒక అంశం వెలుగులోకి వస్తున్న అధికారులలో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదు. కేవలం వారు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఆసుపత్రిని భ్రష్టు పట్టిస్తున్నారు. నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రస్తుతం దిష్టిబొమ్మలా ఉన్న వీటిని కనీసం మాట్లాడే విధంగా నన్న తయారు చేయాలని కోరుతున్నారు.

# శారదా మున్సిపల్ హైస్కూల్లో బాలిక దినోత్సవ వేడుకలు..

### 220 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి...

### డిసిఎస్ఆర్ఎం ఓ డాక్టర్ జి. హేమలత ఆధ్వర్యంలో నిర్వహణ



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శారద తెలుగు మీడియం హై స్కూల్, ఫస్ట్ రోడ్డు, అనంతపురంలో బాలికల విద్య, బాలికల సంరక్షణ,బాలికల ఆరోగ్యం, బాల్య వివాహాలు బాలికల హక్కులు, బాలికలపై జరుగుతున్న వేధింపులు పలు అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉన్న విద్యార్థులు అందరికీ డ్రాయింగ్, ఎస్సే రైటింగ్ కాంపిటీషన్స్ నిర్వహించి బహుమతుల ప్రధానం చేశారు. పదవ తరగతి విద్యార్థినీలు 220 మందికి పదవ తరగతి ఎగ్జామినేషన్ స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ డిసిఎస్ఆర్ఎంఓ డాక్టర్ జి. హేమలత, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సి. శంకర్ నారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ సుమనా గోపీచంద్, శారదా హై స్కూల్ ప్రిన్సిపాల్ రమాదేవి, నాగరత్నమ్మ, ఆపిల్ ఆర్గనైజేషన్ తిరుపాల్, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

# ఘనంగా పరిటాల వర్ధంతి



పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 20వ వర్ధంతిని విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్నగారి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిటాలరవీంద్ర చిత్రపటానికి పూల మాల, పుష్పాలు వేసి నివాళులర్పిం చారు. నిరుపేదల అభ్యున్నతికి, పేదల అభ్యుదయానికి పరిటాల ఎంతగానో కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, ఎంపీటీసీ మాజీ సభ్యులు జింకల సంజీవకుమార్, టీడీపీ పట్టణ అధ్యక్షులు బొమ్మా మోహనకృష్ణ, ప్రధాన కార్యదర్శి వడ్డే శివకుమార్, నాయకులు బాబా, శ్రీనివాసులు, శివ, రాజు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు...

### పశువులకు, గొర్రె పిల్లలకు నట్టల మందు పంపిణీ

### పాల్గొన్న అధికారులు, టిడిపి నాయకులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బెలుగుప్ప మరియు దుద్దేకుంట గ్రామాల్లో శుక్రవారం పశు వైద్య సిబ్బంది ఉచితపశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పశుసంపద కలిగిన ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉందని, పశు నష్ట పరిహారం కూడా కూటమి ప్రభుత్వం రైతు ఖాతాలో వేసిందని రైతులకు తెలియజేశారు. బెలుగుప్ప పశువైద్య శిబిరాన్ని ఉరవకొండ డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ జి వెంకటేషు తనిఖీ చేసి, పశువులకు గర్భకోశ పరీక్షలు చేశారు. అలాగేదుద్దేకుంట పశు వైద్య శిబిరాన్ని కళ్యాణ దుర్గం సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్ శ్రీనివాసగుప్త తనిఖీ చేసి గర్భకోశ పరీక్షలు చేశారు. కృషి విజ్ఞాన కేంద్రం పశు వైద్య సహాయ శస్త్ర చికిత్సకులు డాక్టర్ హరిణి, తల్లి చనిపోయిన గొర్రె పిల్లలకు సంపూర్ణ ఆహారంగా పాల పొడిని, గొడ్డు మోతు పశువులకు హార్మోన్ ఇంజక్షన్లను ఉచితంగా అందించారు. రెండు గ్రామాల్లో కలిపి సాధారణ చికిత్స చేసిన పశువుల సంఖ్య-267, చికిత్స చేసిన గొడ్డు మోతు పశువుల సంఖ్య-35, కృత్రిమ గర్భధారణ చేసిన పశువుల సంఖ్య-12, చూలు పరీక్షలకు నిర్వహించిన పశువుల సంఖ్య-28, నట్టల నివారణ మందులు తాపిన పెద్ద పశువుల సంఖ్య-732, దూడల సంఖ్య-44, గొర్రెలు మరియు మేకల సంఖ్య-1321, వ్యా ధి నివారణ టీకాలు వేసిన జీవాల సంఖ్య-1330, లబ్ధి పొందిన రైతుల సంఖ్య-180. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు డాక్టర్ రమేష్, స్రవంతి, పశువైద్య సిబ్బంది మారుతి, విజయ్ కుమార్, అనిల్ కుమార్, చంద్రశేఖర్, సుధాకర్ నాయక్, ఎర్రి స్వామి, అశోక్, మారుతి, మజ్జిగ ఎర్రి స్వామి, బంధుక రవితేజ, వంశీకృష్ణ, సుదర్శన్ రవికుమార్, పూర్ణిమ, పశు సంపద కలిగిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కంది కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన గుమ్మనూరు నారాయణస్వామి



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : శుక్రవారం కంది కొనుగోలు కేంద్రాలను గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ప్రారంభించడం జరిగింది. ఈ కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రూ.7550లు, అనంతపురం జిల్లాలో 87868 ఎకరాలు కంది సాగు, 65 వేల టన్నుల దిగుబడి అంచన, డిసెంబర్ మొదటి వారంలో రూ.9,000లు పలికిన ధర క్షేత్రస్థాయి వ్యాపారులు (దళారులు) ధరలు తగ్గించి క్వింటాల్ రూ.6800లు మించి తీసుకోవడం లేదు. గిట్టుబాటు ధర లేక కర్ణాటకలోని రాయచూరు తీసుకెళ్లి రైతులు అమ్ముకోవడం జరుగుతుంది. కాబట్టి రైతులకు నష్టం కలగకుండా మద్దతు ధరకు రైతు ఉత్పత్తి దారుల సంస్థలు, ప్రాథమిక రైతు పరపతి సంఘాల ద్వారా కొనుగోలు కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక గోన సంచి 51 కేజీల 250 గ్రాములు తూకం ఉండాలి.అందులో గోనసంచి బరువు, తేమ శాతం 700 గ్రాములు తీయబడుతుంది. కాబట్టి కంది రైతులు రైతు సేవ కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుంది. కంది తేమ 12శాతం మించి ఉండకుండా చూసుకోవాలని సూచన. గ్రామ సచివాలయాలలో కూడా కొనుగోలు చేస్తారు. జిల్లాలో అన్ని మండలాలలో కేంద్రాల ఏర్పాటు అలాగే రాష్ట్రవ్యాప్తంగా కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూసుకోవాలని ఆ అధికారులకు ఆదేశిస్తూ, రైతులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అగ్రికల్చర్ అధికారులు ఎమ్మార్వో, పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్ తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి, మస్తానప్ప, జడ్పిటిసి కదిరప్ప, మల్లికార్జున, టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# టీడీపి మాజీ ఎంపీటీసీ తల్లి అనారోగ్యంతో మృతి

### పరామర్శించిన టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి



కూడేరు, మేజర్ న్యూస్ : స్థానిక మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ భాస్కర్ గౌడ్ తల్లి వసూరమ్మ (85) శుక్రవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందినట్లు తెలియజేశారు. భాస్కర్ గౌడ్ తల్లి మరణించిన విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు జిల్లా టీడీపి ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, మండల కన్వీనర్ చోళ సముద్రం మురళి, మండల ప్రధాన కార్యదర్శి గుండా శివయ్య, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు ప్రసాద్, అరవకూరు పుట్టా నరేష్, టిడిపి నాయకులు ఎర్రి స్వామి, రాష్ట్ర బీసీ సాధికార సమితి డైరెక్టర్ చింతల నాయుడు, టీడీపి నాయకుల ఎర్రి స్వామి, అక్కులప్ప, వీరాంజనేయులు, మైనార్టీ నాయకులు మహమ్మద్, జిలాన్ భాష, నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు నాగరాజ్, కూడేరు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొని వసూరమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# మారెమ్మ దేవాలయంలో చోరీ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని యలగలవంక గ్రామ శివారులో ఉన్న మారెమ్మ దేవాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు 900 గ్రాముల వెండి అమ్మవారి ముఖ కవచము, రెండు తాళ్ళి బొట్లు దాదాపు 60వేలు విలువచేసే అమ్మవారు నగలను గురువారం రాత్రి గుర్తు తెలియని దొంగలు నగలను దొంగలించారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు బెలుగుప్ప ఎస్ఐ శివకు ఫిర్యాదు అందించారు. ఎస్సై శివా ఆధ్వర్యంలో క్లూస్ టీం దేవాలయములో ఆధారాలు సేకరించారు. పూజారి జయమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివ తెలిపారు.

# ఇళ్ళ నిర్మాణ లబ్ధిదారులకు బిల్లులు పడవు...

### అయినా వాటిని పూర్తి చేయించే బాధ్యత అధికారులదే

### హౌసింగ్ అధికారుల రివ్యూ సమావేశంలో పీడీ శైలజమ్మ



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం రోజున మండల వ్యాప్తంగా నిర్మించుకుంటున్న ప్రభుత్వ ఇళ్లపై వివిధ శాఖల అధికారులతో హౌసింగ్ పీడీ శైలజమ్మ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు బిల్లులు పడకపోయినా వారితో నిర్మాణాలు పూర్తి చేయించాలని అవగాహనా రాహిత్యంతో హౌసింగ్ అధికారులను ఇబ్బంది పెట్టే దిశగా పొంతన లేని ప్రశ్నలతో ఇష్టానుసారం పత్రికా విలేకరుల ముందే మాట్లాడినట్టు సమాచారం.విలేకరి ప్రశ్నకు బిల్లులు ఇవ్వకుండా ఇళ్ళ నిర్మాణం పూర్తి చేయించమని అధికారులపై ఒత్తిడి తెస్తే ఎలా అని అడిగితే అది వారి బాధ్యతే అని సమాధానం చెప్పకుండా దాటవేసిందని సమాచారం. మండల కేంద్రంలో హౌసింగ్ డిపార్ట్మెంట్ కు సంబందించిన అధికారులకు సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ఏ మాత్రం సహకరించకపోగా, పంచాయతీరాజ్ శాఖ వారి ఒత్తిడే ఎక్కువగా ఉందని మాకు పని ఎక్కువ ఉన్నందున మేము హౌసింగ్ పనులు చేయలేమని బాహటంగానే చెబుతున్నారు. ఇటు హౌసింగ్ అధికారులు మాకు ఎటువంటి అధికారాలు లేకుండా ఇవ్వకుండా ఇంజనీరింగ్ అసిస్టెంట్ లతోనే వర్క్ లు చేయించుకోమంటే మావల్ల కాదంటున్నారు. హౌసింగ్ డిపార్ట్మెంట్ లో కూడా కూడేరు మండలానికి పర్మినెంట్ ఏఈ హనుమప్ప ఉన్నప్పటికీ అతనికి డివిజనల్ ఇంజనీర్ గాను అదనపు బాధ్యతలు ఉండగా మరలా అతనికే గుంతకల్లు డివిజనల్ హెడ్ గాను మరో బాధ్యతను మోపడంతో ఈ మండలంలో కుదురుగా ఉండి పని చేయించలేకపోతున్నాడని తెలిసింది. ఇప్పటికైనా పై అధికారులు హౌసింగ్ అధికారుల లోటు పాట్లను గుర్తించి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## దశాబ్ద కష్టానికి
# ప్రతిఫలం దక్కింది..

జనసేనకు ఎన్నికల సంఘం గుర్తింపునివ్వడం
అధినేత పవన్ కళ్యాణ్ ఘనతే..

**క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి నూతన ఉత్సాహంతో పని చేస్తాం...**

**జనసేన సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** దశాబ్ద కాలానికి పైగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పడ్డ కష్టానికి ప్రతిఫలమే ఎన్నికల సంఘం జనసేన పార్టీకి గుర్తింపు అని జనసేన సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి అన్నారు. జనసేన పార్టీకి ఎన్నికల సంఘం గుర్తింపునిస్తూ గాజు గ్లాసులు శాశ్వత గుర్తుగా కేటాయించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో ఉన్న రాజకీయాల నేపథ్యంలో జనసేన పార్టీ ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ఈ క్రమంలోనే జనసేన పార్టీకి ఎన్నికల సంఘం గుర్తింపునివ్వడంతో జనసేన పార్టీకి మరింత ఉత్సాహాన్ని ఇచ్చినట్టు అయిందన్నారు. ఎన్నో కష్టాలు అవమానాలను భరించి.. ప్రజల కోసం ప్రజల మధ్యన ఉండి తమ అధినేత పవన్ కళ్యాణ్ నిబద్ధతతో చేసిన పోరాటమే 100 తో స్ట్రైక్ రేట్ తో విజయం సాధించేలా చేసిందన్నారు. నూతన ఉత్సాహంతో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసి తమ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు కానుకగా అందజేస్తామని జనసేన సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి అన్నారు.

## తాడిపత్రి పురపాలక సంఘం అభివృద్ధికి ప్రతి ఉద్యోగి కృషి చేయాలి

– మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి



**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** తాడిపత్రి పురపాలక సంఘం అభివృద్ధికి ప్రతి ఉద్యోగి కృషి చేయాలి అని మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి అన్నారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా పురపాలక కార్యాలయం నందు శుక్రవారం మునిసిపల్ చైర్ పర్సన్ జెసి. ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన మునిసిపల్ కమీషనర్ సబ్బి శివరామకృష్ణ ఆధ్వర్యంలో పట్టణ ప్రణాళిక మరియు ఇంజనీరింగ్ విభాగ ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేశారు. మునిసిపల్ చైర్ పర్సన్ జె.సి. ప్రభాకర్ రెడ్డి తాడిపత్రి పురపాలక వార్డులకు సంభందించిన నీటి సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మరియు వివిధ వార్డు మ్యాప్ లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్నా వెంటనే తెలియచేయాలనీ, ప్రతి వార్డు కి సంభందించిన వార్డు ప్రొఫైల్ తయారు చేయాలనీ ఉద్యోగులను ఆయన ఆదేశించారు.

## సర్.సి.వి రామన్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళ

కంపెనీ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపిన
కళాశాల చైర్మన్ బి.వి. భాస్కర్ రెడ్డి



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి పట్టణంలోని సర్.సి.వి రామన్ డిగ్రీ కళాశాల నందు శుక్రవారం ఏపీ.ఎస్.ఎస్.డి.సి వారి ఆధ్వర్యంలో జాబ్ వేళ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ జి గణేష్ కుమార్ తెలిపారు. ఈ జాబ్ వేళ కు తాడిపత్రి, పరిసర ప్రాంతాలకు చెందిన దాదాపు 303 మంది అభ్యర్థులు హాజరైనట్లు ఆయన తెలిపారు. ఈ అభ్యర్థులు స్విఫ్ట్,సపోర్ట్, జంబ్, గ్రో ఎం.న్.సి మరియు జొమాటో నాలుగు కంపెనీలకు చెందిన ప్రతినిధులు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఇంటర్వ్యూలో భాగంగా 90 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపిక అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ.ఎస్.ఎస్. డి.సి జిల్లా ప్లేస్మెంట్ అధికారి రమణ, సీడ్ ఆప్ కోఆర్డినేటర్ రఘునాథ్ రెడ్డి మరియు స్టాఫ్ పాల్గొన్నారు. అనంతరం ఏపీ. ఎస్.ఎస్.డి.సి వారికి మరియు కంపెనీ ప్రతినిధులకు కళాశాల చైర్మన్ బి. వి.భాస్కర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినట్లు ఆయన తెలిపారు.

## అరాచక శక్తులపై
# పోరాడిన ధీరుడు పరిటాల రవి





▸▸ మొదటి పేజీ తరువాయి

అందర్నీ అలరించారు.. రవి వర్ధంతి సందర్భంగా మంత్రి సవిత, ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, దగ్గుపాటి ప్రసాద్, ఎంఎస్ రాజు, పల్లె సింధూరరెడ్డి, ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు హనుమంతరాయచౌదరి, ఈరన్న, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు అంజనప్ప, జిల్లాలోని పార్టీ ముఖ్య నాయకులు, సీపీఐ నాయకులు, కర్ణాటక ప్రాంతం నుంచి మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, తెలంగాణ ప్రాంతం నుంచి అభిమానులు, అధికారులు, అనధికారులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. భారీ స్థాయిలో వచ్చిన అభిమానులతో వెంకటాపురం జనసంద్రంగా మారింది. వాహనాలు పెద్ద ఎత్తున తరలిరావడం, మంత్రులు, ఎమ్మెల్యేల రాక నేపథ్యంలో పోలీసులు తగిన భద్రతా ఏర్పాట్లు చేశారు..

### కన్నీరు పెట్టుకున్న పరిటాల సునీత

రవి ఘాట్ వద్ద నివాళులర్పించిన సమయంలో ఆయన సతీమణి, ఎమ్మెల్యే పరిటాల సునీత ఉద్వేగానికి గురయ్యారు. అక్కడే కాసేపు కూర్చుని కన్నీరు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనవరి మాసం వచ్చిందంటే మా గుండెల్లో ఏదో తెలియని వెలితి కనిపిస్తుందన్నారు. వేలాదిమంది తరలివచ్చి ఆయనకు నివాళులర్పిస్తుంటే.. ప్రజల గుండెల్లో ఎంత బలంగా ఉన్నారో మాకు అర్థమవుతోందన్నారు. రవి 20వ వర్ధంతి సందర్భంగా కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ఆమె వెల్లడించారు. త్వరలో ఉచిత వివాహాలు, మెగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.

### వందేళ్ల తర్వాతకూడా పరిటాల రవి పేరు చెప్పుకునేలా చేస్తాం.. : పరిటాల శ్రీరామ్

తన తండ్రికి నివాళులర్పించిన తర్వాత పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ పరిటాల రవి తొలి వర్ధంతి నుంచి 20వ వర్ధంతి వరకు ఆయనపై ఉన్న అభిమానం చెక్కుచెదరలేదన్నారు. ఆయన మొదటి వర్ధంతి రోజు ఏ స్థాయిలో జనం వచ్చారో ఈరోజు కూడా అదే స్థాయిలో జనం కనిపిస్తున్నారన్నారు. ఇక నుంచి రవి పేరును వందేళ్ల పాటు చెప్పుకునేలా విధంగా ముందుకెళ్తామన్నారు. నాకు తండ్రి లేని లోటును తీర్చిన ఈ ప్రాంత ప్రజల కోసం చివరి వరకు పని చేస్తానన్నారు..

### ఆ రోజుల్లో అరాచశక్తులకు ఎదురు నిలిచిన దమ్మున్న వ్యక్తి పరిటాల రవి.. : ఎంపీ పార్థసారథి

1993 ప్రాంతంలో తెలుగుదేశం పార్టీకి చాలా కష్ట కాలమని.. ధర్మవరం, తాడిపత్రి, పెనుకొండ వంటి ప్రాంతాల్లో కనీసం జెండా పట్టుకునే వారు లేకుండా పోయారన్నారు. ఇక్కడి అరాచక శక్తులకు ఎదురు నిలబడే వారు ఎవరున్నారని చూసినప్పుడు.. ఒక్క పరిటాల రవి మాత్రమే కనిపించారన్నారు. ఆ రోజుల్లో ఎన్టీఆర్ పిలుపుతో రాజకీయాల్లోకి వచ్చి ఒంటి చేత్తో గెలవడమే కాకుండా... జిల్లా టీడీపీని ముందుకు తీసుకెళ్లారన్నారు. మాట ఇస్తే దాని కోసం ఎంత దూరమైన నిలబడే వ్యక్తి పరిటాల రవి అన్నారు. పరిటాల రవి లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలన్నారు...

### పెనుకొండలో పరిటాల రవి విగ్రహం ఏర్పాటు చేస్తాం.. : మంత్రి సవిత

బడుగు, బలహీన వర్గాలకు ఆరాధ్య దైవంగా పరిటాల రవి నిలిచారని.. అందుకే ఆయన మరణించి 20ఏళ్లైనా ప్రజలు ఇంతటి అభిమానం చూపిస్తున్నారన్నారు. ఈ రోజు ఈ ప్రాంతంలో ఇంత స్వేచ్ఛ కనిపిస్తోందన్నా.. ఆడ బిడ్డలు ఇంత ధైర్యంగా ఉన్నారన్నా.. అది కచ్చితంగా రవి చేసిన పోరాటం వలనేనన్నారు. శ్రీకాకుళం ప్రాంతంలో కూడా పెనుకొండ పేరు చెబితే అది పరిటాల రవి నియోజకవర్గం కదా అంటున్నారంటే ఆయన ఈ ప్రాంతంపై ఎలాంటి ముద్ర వేశారో చెప్పవచ్చన్నారు. అందుకే పెనుకొండలో ఆయన విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. పరిటాల రవి మరణం తర్వాత సునీత ఓ వైపు కుటుంబ బాధ్యతలు మరోవైపు రాజకీయ బాధ్యతలు చూస్తూ ఎమ్మెల్యేగా మంత్రిగా రాణించడం మామూలు విషయం కాదన్నారు. ఆమె ఒక ధీర వనిత అని మంత్రి సవిత అన్నారు..

# మిషన్ సుందర్..!!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆధారాలు ఇంకా మేజర్ న్యూస్ కి అప్పట్లో లభించని కారణంగా తమకు తెలిసిన సమాచారం అందులో పొందపరి చాము. అత్యంత విశ్వసనీయ వర్గాలు అందించిన సమాచారం మేరకు పక్క ఆధారాలతో మరింత సమాచారం మిషన్ సుందర్ పేరుతో ఇలా వెలుగులోకి.. కడప జిల్లాలోని ఆ సబ్ రిజిస్టర్ ఓ మత పెద్దకు 4.70 ఎకరాలకు చెందిన ఆ సర్వే నెంబర్ లోని ఆ లేని భూమిని ఉన్నట్లుగా చూపించాడు, ఇతనే దగ్గరుండి కొనిచ్చాడు, సెంటు 20 లక్షలకు పైగా పోయే ఆ భూమిని కారు చౌక అంటూ రూ,70 కోట్లు చేతులు మార్పించేశాడు.

అక్కడికి కథ సుఖాంతం అయింది అనుకున్నారు. అయితే అక్కడే కథ అడ్డం తిరిగింది. ఆ సర్వే నెంబర్ లో అక్కడ ఆ భూమి లేదు, అమ్మిన ఓనరు లేడు. అంతా ఫ్రాడ్ ఈ సారే చేయించాడు. నకిలీ పత్రాలతో ఏ మార్చి అక్షరాల రూ, కోట్లు ఎనకేసుకున్నాడు. కడప హైవే లో ఉన్న ఆ భూమిని కొన్న ఆ మత పెద్ద కు ఏం చేయాలో పాలు పోక తాను పోగొట్టుకున్న ఆ సొమ్ము ఎలా రికవరీ చేసుకోవాలో అర్థం కాక, ఒకవేళ ఎవరికైనా ఫిర్యాదు చేసిన ఇంత సొమ్ము నీకెలా వచ్చిందని చెప్పుకునే సమాధానం లేక కొన్నాళ్లు తిరిగి ఆ సబ్ రిజిస్టర్ సార్ వారు కార్యాలయానికి సెలవు పెట్టి వెళ్లిపోవడంతో మేజర్ న్యూస్ ను ఆ బాధితుడికీ సంబంధించిన కొందరు వ్యక్తులు ఆశ్రయించడం ఆ వివరాలు ఇలా వెలుగులోకి రావడం జరిగింది. మిషన్ సుందర్ పేరుతో మేజర్ న్యూస్ నెట్వర్క్ ఆ సారు అక్రమ ఆస్తుల వివరాలను సేకరించే పనిలో నిమగ్నం కాగా ఎన్నో విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అందులో ఒక్కటే ఈ రూ, 70 కోట్ల అక్రమ అర్జనా. పై డాక్యుమెంట్ ప్రకారం... ఈ కథనంలోని టోకెన్ అడ్వాన్స్ రసీదును ఒకసారి పరిశీలిస్తే అమ్మినవారు వనం హరికృష్ణ, ఎన్ రాజారావు కొన్నవారు అల్లూ శంకర్ రెడ్డి, ఎప్పుడు కొన్నారు అంటే 16-11-2022న గ్రామ పొలం చిన్నచౌక్, ఇంటి డోర్ నెంబర్ లేదు, టోకెన్ అడ్వాన్స్ కింద రెండు లక్షలు, ఇందులో భూమి విలువ ఎకరా 7.60 కోట్లుగా చూపారు. టోకెన్ అగ్రిమెంట్ తేదీ 22-11-2022గా చూపించారు. డాక్యుమెంట్ ప్రకారం పై తెలిపిన వివరాలన్నీ కూడా తారుమారే ఏ' మార్చే తిర"కాసులు. అంతా బోగస్ పక్కగా ఆ మతపెద్దను మోసం చేశాడు. ఇలా ఆ సబ్ రిజిస్టర్ తన ఆస్తులను లెక్కలేనన్ని ఇలాంటి చేస్తూ కోట్లకు దాటించేసాడని తెలిసింది. ఇలా చెప్పుకుంటూ పోతే ఈసారూ వక్రపనులు యవ్వారాలు ఒక్కొక్కటి ఇలా వెలుగులోకి వస్తున్నాయి మరింత సమాచారంతో మీ మేజర్ న్యూస్ మరో కథనంలో పాఠకుల ముందుకు.

## వైసీపీ లీగల్ సెల్, గ్రీవెన్స్ సెల్ నగర అధ్యక్షుల నియామకం





**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** వైసిపి అనుబంధ పార్టీ లీగల్ సెల్, గ్రీవెన్స్ సెల్ఫ్ నగర అధ్యక్షులు ఎన్నిక శుక్రవారం పార్టీ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. లీగల్ సెల్ నగర అధ్యక్షుడుగా ఈ వెంకటరాముడు నియమి తులయ్యారు. ఈయన న్యాయవాదిగా అనేక సంవత్సరాలుగా కొనసాగు తున్నారు. లీగల్ సెల్ నగర అధ్యక్షుడుగా తనను ఎన్నుకున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ లీగల్ సెల్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని వెంకట్ రాముడు తెలియజేశారు. వైసిపి గ్రీవెన్స్ సెల్ నగర అధ్యక్షుడిగా ఎన్నికైన పురుషోత్తం మాట్లాడుతూ తనకు ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు. తనకు నగర గ్రీవెన్స్ అధ్యక్షులుగా ఎన్నుకున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల భద్రత, రక్షణే ధ్యేయంగా
# తాడిపత్రి రూరల్ పోలీసులు

అర్ధరాత్రి వేళలో రూరల్ పోలీసుల తనిఖీలు



**తాడిపత్రి మేజర్ న్యూస్:** ప్రజల భద్రత, రక్షణే ధ్యేయంగా తాడిపత్రి రూరల్ పోలీసులు రాత్రి వేళలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి గురువారం అర్ధరాత్రి పట్టణ, రూరల్ పరిధిలోని ఏటీఎంలు, దేవాలయాలు వద్ద ఏ విధమైన అసాంఘిక కార్యకలాపలు, దొంగతనాలు జరగకుండా ముందస్తుగా ప్రత్యేక నిఘా పెంచినట్లు ఆయన తెలిపారు.ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలను, అసాంఘిక శక్తులను గాని ఉపేక్షించబోమని గట్టిగా హెచ్చరించినారు.

## పరిటాల రవీంద్రకు ఘన నివాళులర్పించిన ఎమ్మెస్ రాజు



రొళ్ల మేజర్ న్యూస్:బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి అలపెరుగని గని పోరాట యోధుడు పేద ప్రజలకు అండగా నిలిచిన మహనీయుడు..పరిటాల రవీంద్ర వర్ధంతి సందర్భంగా రవి ఘాట్ వద్ద పూలమాల వేసి నివాళులర్పించిన మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని పరిటాల రవీంద్ర కు ఘన నివాళులు అర్పించారు.

## హిందూ స్మశానవాటికలో అభివృద్ధి పనులు

### – నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం



అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : నగరంలోని నవోదయ కాలనీ స్మశానవాటికలలో రూ.40 లక్షల వ్యయంతో అభిరుద్ది పనులు చేపడుతున్నట్లు నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం పేర్కొన్నారు.నగర పరిధిలోని నవోదయ కాలనీ స్మశానవాటికలో నగర మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య,కొగటం విజయ భాస్కర్ రెడ్డి లతో కలసి పర్యటించారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ అన్ని స్మశాన వాటికలలో లైట్లు ఏర్పాటు తోపాటు ముళ్ల పొదల తొలగింపు పనులు చేపడుతున్నామన్నారు. సమాధుల మధ్యలో కూడా శుభ్రత చేపట్టాలని ఆదేశించామన్నారు. నవోదయ కాలనీ స్మశానవాటికలోని మట్టి రోడ్ ల స్థానంలో సిమెంట్ రహదారులు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నగరంలో అన్ని మతాల స్మశానవాటికల అభివృద్ధికి దృష్టి సారించామన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా అన్ని స్మశానవాటికలను శుభ్రం చేయిస్తున్నామన్నారు. మేయర్ వెంట కార్పొరేటర్లు సంపంగి రామాంజనేయులు, సైఫుల్లా బేగ్,ఏఈ సాయినాథ్ బాబు,వైసీపీ నాయకులు కాకర్ల శీనా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు అరికట్టండి

### – బాలికల ఆరోగ్యాన్ని పరి రక్షించండి – ప్రిన్సిపల్ నీలిమ



హిందూపురం మేజర్ న్యూస్: పట్టణ గ్రామీణ ప్రాంతాలలో బాల్య వివాహాలు అరికట్టి బాలికల ఆరోగ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేసి బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దడానికి సంకల్పించిందఅని లేపాక్షి కస్తూరిబా బాలికల పాఠశాల ప్రిన్సిపల్ నీలిమ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హిందూపురం డివిజన్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం లేపాక్షి లో గల కస్తూరిబా బాలికల పాఠశాలలో బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ అనే కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదట బాల్య వివాహాలకు వ్యతిరేకంగా బాలికల చే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రిన్సిపల్ నీలిమ మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రి తమ ఆడ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి విద్యాభివృద్ధికి వారి ఆరోగ్య స్థితుల గురించి ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి, మంజుల, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి వర్కర్స్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీకి శాశ్వత ఎన్నికల గుర్తుగా గాజు గ్లాసు కేటాయించడంపై హర్షం

### జనసేన నాయకులు నిమ్మకాయల రాము



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : కేంద్ర ఎన్నికల సంఘం జనసేన పార్టీకి గుర్తింపునిస్తూ గాజు గ్లాసు గుర్తును శాశ్వతంగా కేటాయించడం హర్షించదగ్గ విషయం అని జనసేన నాయకులు నిమ్మకాయల రాము హర్షం వ్యక్తం చేశారు. దశాబ్ద కాలంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పడ్డ శ్రమ గత ప్రభుత్వం వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలు రాజకీయ పార్టీలను అణచివేత ధోరణితో వ్యవహరించిన తీరు పట్ల ఆయన విరుచుకుపడ్డ విధానం అదేవిధంగా ప్రజా సమస్యల మీద ఆయన అను నిత్యం రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద తనదైన శైలిలో వ్యవహరించిన తీరు దాని ఫలితంగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీకి 100% స్ట్రైక్ రేట్ తో 21ఎమ్మెల్యే స్థానాలకు 21 రెండు ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తే రెండు ఎంపీ స్థానాలు ప్రజలు జనసేన పార్టీకి బహుమతిగా ఇవ్వడం జరిగిందన్నారు. దానికి అనుగుణంగా ప్రభుత్వం వచ్చిన మొదటి రోజు నుంచే డిప్యూటీ సీఎం హోదాలో అలాగే ఆయన తీసుకున్నటువంటి శాఖల పైన చిత్తశుద్ధితో అనునిత్యం ప్రజా సమస్యలను తీరుస్తూ ముఖ్యంగా పంచాయతీరాజ్ శాఖ ను దేశంలోనే రెండో స్థానంలో నిలబెట్టడం జరిగిందని అని అన్నారు. ఇది జనసేన పార్టీకి జనసేన నాయకుడిగా మాకు చాలా గర్వకారణం. ఇలాంటి సందర్భంలో జనసేన పార్టీకి గాజు గ్లాస్ గుర్తును శాశ్వతంగా కేటాయించడం శుభ పరిణామం ఇకముందు కూడా జనసేన నాయకులు జన సైనికులు వీర మహిళలు మరింత ఉత్తేజంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# రీ వెరిఫికేషన్ గందరగోళం

### – కనీస అవగాహన కల్పించని అధికారులు – అవస్థలు పడిన రోగులు, వారి సహాయకులు



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శుక్రవారం డి సి హెచ్ ఎస పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లకు సంబంధించిన వెరిఫికేషన్ వ్యవహారం గందరగోళంగా మారింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలకు చెందిన వికలత్వం కలిగిన వారిని వారి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని వివిధ విభాగాలలో నిర్వహించారు. వీటికి సంబంధించి కనీస అవగాహన లేకపోవడంతో వెరిఫికేషన్ వ్యవహారం గందరగోళంగా కొనసాగింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిత్యం రోగులతో కిక్కిరిసిపోతుంటే ఇలాంటి చోట రీవెరిఫికేషన్ నిర్వహణపై తీవ్ర ఇబ్బందికరంగా ఆసుపత్రి వ్యవహారం కొనసాగింది. 10 గంటలకు ప్రారంభం కావాల్సిన 12కు ప్రారంభించారు. ఉదయం 9:30 గంటలకు రివెరిఫికేషన్ కేంద్రాన్ని ప్రారంభిస్తామని లబ్ధిదారులకు అందించిన నోటీసులలో వారికి సమయాన్ని కేటాయించారు. కానీ చెవిటి మూగ అంధత్వం కలిగిన వారికి ఇఎన్టి వార్డు ఆప్తమాలిక్ వార్డు లలో వెరిఫికేషన్ నిర్వహించారు. మానసిక వికలాంగులకు న్యూ బన్స్ వార్డులో నిర్వహించారు. దీంతో వందల సంఖ్యలో లబ్ధిదారులు రావడంతో అక్కడ తీవ్ర ఇబ్బందికరంగా మారింది. తొలుత సత్యసాయి జిల్లాకు చెందిన మానసిక రోగులకు వెరిఫికేషన్ నిర్వహిస్తామని చెప్పిన అధికారులు వారికి సంబంధించిన సైట్ రాలేదని ఒకసారి, వారికి చెందిన వైద్యులు అందుబాటులో లేకపోవడంతో వారికి మరోసారి నిర్వహిస్తామని చెప్పడంతో లబ్ధిదారులు తీవ్ర నిరాశతో వెనుదిరిగారు. వందల సంఖ్యల లో లబ్ధిదారులు రావడంతో తీవ్ర అవస్థలు పడ్డారు. తాము వందల డబ్బులు ఖర్చు పెట్టుకుని ఇక్కడికి వచ్చామని ఇలా నిరాశతో వెనక్కి పంపడం సబబు కాదని వారు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. అదేవిధంగా ఈ ఎన్ టి వెరిఫికేషన్ కు సంబంధించి సత్యసాయి జిల్లాకు చెందిన అధికార యంత్రాంగం 12 గంటలకు రావడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయం ప్రారంభం కావాల్సిన వాటికి ఆలస్యం అవ్వడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వం చేస్తున్న వెరిఫికేషన్ వ్యవహారం గందరగోళంగా మారడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే లబ్ధిదారులకు న్యాయం జరగదా అంటూ వారంతకు వారే ప్రశ్నించుకున్నారు. ఈ అంశంలో ప్రభుత్వం పెద్ద స్థాయిలో రీ వెరిఫికేషన్ పేరుతో పెన్షన్లను తొలగిస్తే తీవ్ర దుమారం రేపుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి.

### వందలు ఖర్చుపెట్టి వచ్చాం

### బాధితుడు మనోహర్ ఆమె తల్లి సునీత



తమది శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లాలోని రామగిరి మండలం గరిమకులపల్లి గ్రామం. ఉదయం 7 గంటలకు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి కుమారుడితో చేరుకున్నాను. ఇక్కడికి వచ్చిన తర్వాత 12 గంటల సమయంలో వెబ్ సైట్ లేదని సమస్యలు ఎదురవుతున్నాయని వెనక్కి పంపుతున్నారు. గతంలో కూడా సచివాలయం వరకు వెళ్లి వెనదిరిగాం. ఇలా అయితే పరిస్థితి తమలాంటి పేదలకు డబ్బులు ఎవరు ఇస్తారు.

# కొత్త వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు పచ్చజెండా..

### – ఫిబ్రవరిలో మంజూరుకు సీఎండీ హామీ – విద్యుత్ అధికారులతో కాలవ సమీక్ష



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** కొత్త వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరుకు ట్రాన్స్ కో పచ్చజెండా ఊపింది. ఫిబ్రవరి ఆఖరిలోపు కొత్త సర్వీసుల మంజూరుకు ట్రాన్స్ కో సిఎండి హామీ ఇచ్చారు. ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు అనంతపురం లోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ట్రాన్స్ కో అధికారులతో సమీక్షించారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలో 2023 నుండి 2410 వ్యవసాయ విద్యుత్తు సర్వీసులు పెండింగులో ఉన్నాయని అధికాలకు ఆయన వివరించారు. ధరఖాస్తుదారుల ఇబ్బందులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ట్రాన్సఫార్మర్స్, విద్యుత్ పోల్స్, తెగల కొరతతో కొత్త వాటికి అనుమతులు ఆలస్యం అవుతున్నాయని అధికారులు తెలియచేశారు. దాదాపు రెండేళ్లకు పైగా పెండింగులో ఉంచటంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని కాలవ సూచించారు. వెంటనే దీర్ఘకాలిక దరఖాస్తులు మంజూరు చేయాలని కోరగా... పై స్థాయి నుండి అనుమతులు రాగానే పనులు చేపడతామని వివరించారు. ఈ విషయమై ట్రాన్స్ కో సిఎండి సంతోష్ తో నేరుగా ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్ అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లి వెంటనే మంజూరు చేయాలని కోరారు. ప్రాధాన్యత క్రమంలో వీలైనన్ని ఎక్కువ సర్వీసులు ఫిబ్రవరి నెలాఖరికి మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలో 14 సబ్ స్టేషన్లు మంజూరుకాగా కేవలం రెండు మాత్రమే ప్రారంభించారని ఎమ్మెల్యే వివరించారు. మిగిలిన సబ్ స్టేషన్లు త్వరితగతిన మంజూరు చేస్తూ పనులు జరిగేలా చూడాలని కోరారు. వీటిలో నెమకల్లు, బాదనహల్, కాలేకుర్తి, ఎర్రగుంట్ల అత్యంత ప్రాధాన్యత కింద చేపట్టాల్సి ఉందన్నారు. స్థానికంగా భూ సేకరణ, ఇతరాత్ర అంశాలు తాము చూసుకొంటామని కనీసం ఈ నాలుగింటిని త్వరగా మంజూరు చేయించాలన్నారు. అలాగే వివిధ ప్రాంతాల్లో కొత్త విద్యుత్ విస్తరణ పనులు కోసం అదనపు ట్రాన్స్ఫార్మర్స్, పోల్స్, కేబుల్ మంజూరుపై ఆయన చర్చించారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి పై సిఎండి సానుకూలంగా స్పందించారు. వీలైనంత త్వరగా అనుమతులు ఇప్పించటానికి ప్రయత్నం చేస్తామన్నారు. సమావేశంలో ట్రాన్స్ కో ఈఈ శేషాద్రి శేఖర్, ఏడీఈ శ్రీనివాసులు, భాస్కర్ లు పాల్గొన్నారు.

## కేజీబీవీలో బాలిక దినోత్సవం



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని కటారుపల్లి క్రాస్ నందు గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మహేశ్వర మారుతి ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. వైద్యా ధికారి మాట్లా డుతూ జాతీయ బాలిక దినోత్సవంలో భాగంగా బాలికలు అన్ని రంగాలలో ముందుండాలని, ఎటువంటి క్లిష్ట పరిస్థితులనైనా,ధైర్యంగా ఎదుర్కోవాలని, సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని వివరిం చారు. అనంతరం విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వ హించి,26 న బహుపతులను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ విజయ్ కుమార్, సూపర్వైజర్ ఉపేంద్ర రెడ్డి, ఎస్.ఓ దుర్గ, సిహెచ్ఓ రష్మి, ఏఎన్ఎం రమాదేవి, ఆశ కార్యకర్త నాగమణి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పరిటాల ఆశయాలను కొనసాగిద్దాం

**-ఘనంగా పరిటాల రవి వర్ధంతి వేడుకలు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** స్వర్గీయ పరిటాలరవీంద్ర ఆశయాలను కొనసాగిద్దామని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. పరిటాలరవీంద్ర 20వ వర్ధంతి సం దర్భంగా స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వఆస్పత్రిలో రోగులకు టీడీపీనాయకులు, తెలుగుమహిళా నాయకురాళ్లు పండ్లు, బ్రెడ్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పరిటాలరవీంద్ర బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేశారన్నారు. ఆయన పార్టీకి చేసిన సేవలను గురు కుచేసుకున్నారు. రవీంద్ర ఆశయా లను కొనసాగిస్తూ నియోజకవర్గంలో పార్టీజెం డాఎగురవేసేలా అందరంకలిసికట్టుగా కృషిచేద్దామన్నారు. అనంతరం వెంకటాపురం కు తరలివెళ్లి పరిటాల ఘాట్ వద్ద నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలోఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, మాజీ జెడ్పిటిసి మేకల రామాంజనేయులు, టిడిపి పట్టణ అధ్యక్షుడు పరిసే సుధాకర్ నాయకులు చింతలపల్లిమహేశ్ చౌదరి, పణికుమార్,మద్దిలేటి, పురుషోత్తంగౌడ్,నాగూర్ హుస్సేన్, రాళ్లపల్లిషరీఫ్, భీమనేని ప్రసాదానాయుడు, వరదరాజులు, శ్రీనివాసరాజు, బొట్టు కిష్ట, జింకల రాజన్న, లింగప్ప పూజ మొబైల్ సాయి, వీరన్న, మాధవరెడ్డి, అంబటి సనత్,అత్తర్ రహీం, ,గోసలశ్రీరాములు, సలీం భాష, చిన్నూరువిజయ్ చౌదరి,గవ్వల నారాయణస్వామి, పల్లపు రవీంద్ర, పల్లపు శివశంకర్ పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం ఖాజాపురంలోని కేజీబీవీ పాఠశాల నందు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సీడీపీవో రాజేశ్వరి ఆదేశానుసారం జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ జాతీయ బాలికా దినోత్సవం 2008లో భారత ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. అప్పటి నుండి దేశ వ్యాప్తంగా జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవం జరుపుకుంటున్నామని, దీని ముఖ్య ఉద్దేశం బాలికలహక్కులను గురించి అవగాహన కల్పించడం, వారు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించడం మరియు బాల్య వివాహాలను అరికట్టడం. ఈ సమావేశంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ ఆడపిల్లలను గౌరవించడం మన బాధ్యత అని అన్నారు. ఇంకా అమ్మాయిలు ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకుని, దాన్ని సాధించడానికి కృషి చేయాలన్నారు. ప్రిన్సిపాల్ శిరీష మాట్లాడుతూ అమ్మాయిలు క్రమశిక్షణగా వుండాలని, బాగా చదువుకుని స్కూలుకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో ఎంఎస్కె సౌందర్య బాయి, అంగన్వాడి టీచర్లు లక్ష్మీదేవి, చంద్రకళ, పద్మలత, సౌమ్య, పద్మా బాయి, జ్యోతి పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం పరిటాల రవీంద్ర

**-టిడిపి నాయకులు మేకల రామాంజి దలవాయి కుల్లాయప్ప**



**ధర్మవరం మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం పరిటాల రవీంద్ర అని మాజీ జెడ్పిటిసి మేకల రామాంజనేయులు, డాక్టరేట్ అవార్డు గ్రహీత, టిడిపి నాయకులు దాలవాయి కుల్లాయప్ప పేర్కొన్నారు. పరిటాల రవీంద్ర 20వ వర్ధంతి పురస్కరించుకొని మాజీ జెడ్పిటిసి మేక రామాంజనేయులు దలవాయి కుళ్ళప్ప వరదరాజులు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వెంకటాపురం తరలివెళ్లి పరిటాల రవీంద్ర ఘాటు వద్ద ఘన నివాళులర్పించారు. అనంతరం పరిటాల సునీత పరిటాల శ్రీ రామ్ లను కలిసి పరిటాల రవీంద్ర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిటాల రవీంద్ర ఒక శక్తిని ఆ శక్తి అనంత జిల్లాలో ఏలుతున్న దౌర్జన్య పరులను అనగతొక్కి జిల్లాలో ప్రజాస్వామ్యాన్ని కాపాడగలిగారన్నారు. అందుకే పరిటాల రవీంద్ర బడుగు బలహీన వర్గాల కు దేవుడిగా నిలిచారన్నారు.

### మాజీ మంత్రి మాలగుండ్లని కలిసిన వైకాపా నాయకులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణని తన స్వగృహంలో పెనుకొండ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిశారు. ఎంపీపీలు పెనుకొండ గీత రామ్మోహన్ రెడ్డి, గోరంట్ల ప్రమీల నరసింహ మూర్తి, మాజీ ఏడీసీసి బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి, పెనుకొండ వైస్ ఎంపీపీ కురుబ రామాంజ నేయులు, సర్పంచులు రొద్దం సానిపల్లి పరమేషప్ప, పాలసముద్రం గంగప్ప, పులేరు ప్రభాకర్ రావు, కమ్మవారి పల్లి శివశంకర్ రెడ్డి, కొండాపురం రమణ, వెంకటగిరి పాలెం ఆదినారాయణప్ప, తురకల పట్నం ఎంపీటీసీ శ్రీనివాసులు, వానవోలు ఉప సర్పంచ్ బాబు, సమరసింహారెడ్డి, సాములపల్లి రాము, లక్ష్మి రెడ్డి, అనంద్ కుమార్, బయపరెడ్డి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

### నూతన కురబ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడికి ఘన సత్కారం

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలో నూతన కురబ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన కె.వి చలపతిని మున్సిపాలిటీ పరిధిలో ముదిరెడ్డిపల్లి కురుబ సంఘం కమిటీ సభ్యులు, అలాగే పరిగి మండల విట్టపల్లి కురుబ సంఘం కమిటీ సభ్యులు పూలమాల దుశ్యాలవా తో తన కార్యాలయంలో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శు భాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కె.వి చలపతి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురబ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా పరిటాల వర్ధంతి



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** పరిటాల రవీంద్ర 20వ వర్ధంతిని శుక్రవారం దేదేపా నాయకులు ఘనం గా నిర్వహించారు. మండ ల తెదేపా నాయకులు భారీగా వివాహనాల్లో బత్తలపల్లి నుండి వెంకటాపురానికి తరలివెళ్లి రవీంద్ర ఘాటుకు ఘన నివాళి అర్పించారు. అనంతరం జోహార్ రవీంద్ర అంటూ నివాళులు అర్పించారు. పేదల పాలిట ఆరాధ్య దైవం పరిటాల రవీంద్ర దూరమై నేటికీ 20 సంవత్సరాలు గడిచిన ఆయన ఆశయాలు ప్రజలలో బతికే ఉన్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు బోయపాటి అప్ప స్వామి, తాళ్లూరి సతీష్, గంటాపురం యూత్ ఐకాన్ నెట్టెం అశోక్, ఫైవ్ స్టార్ బాబు, ధర్మవరం చిన్న యాదవ్, ఇషాద్, బోయపాటి మోహన్, కును తూరు అశోక్ తదితరులు పాల్గొన్నారు

### పరిటాల రవి చిత్రపటానికి ఘన నివాళి



**చెన్నై కొత్తపల్లి,మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని తెదేపా కార్యాలయంలో శు క్రవారం నాడు తెలుగుదేశం పార్టీ నాయకుడు, మాజీ మంత్రి, నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడి అసువులు బాసి వారి గుండె చప్పుడుగా నిలిచిపోయిన స్వర్గీయ పరిటాల రవీంద్ర 20వర్ధంతి సందర్భంగా చిత్రపటం నికి పూలమాలలు వేసి, ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చెన్నై కొత్తపల్లి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బాలికల జూనియర్ కళాశాలకు 3కంప్యూటర్ల వితరణ



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు ధర్మవరం పట్టణానికి చెందిన పల్లెవేణుగోపాల్ మూడు కం ప్యూటర్లను వితరణ చేశారు. శుక్రవారం పాఠశాల చైర్మన్ బండివేణుగోపాల్, ప్రిన్సిపల్ లక్ష్మీకాంత రెడ్డి సమక్షంలో దాత పల్లెం వేణుగోపాల్ కంప్యూటర్లను కళాశాలకు అంద జేశారు. వీటిని విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రతి విద్యార్థిని ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా మంచి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని వారు సూచించారు. ప్రభుత్వం కూడా విద్యార్థులకు అనేక పథకాలు అందజేస్తోందన్నారు.

### ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని సూర్యస్కూల్లో జాతీయ బాలిక దినోత్సవాన్ని శుక్రవారం విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం నరేంద్రబాబు మాట్లాడుతూ... బాలిక కాపాడాకోవాలి అని ఒక్కు బాలికను కాపాడితే కొన్ని బంధాలను కలిపినట్టు అవుతుందన్నారు. ఈ సందర్భం గా సేవ్ గర్ల్ చైల్డ్ అని ప్లకార్డు ప్రదర్శించి నినదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ప్రజల గుండెల్లో పరిటాల రవీంద్ర పదిలం..

**మారుతి ప్రసాద్ , శ్రీధర్,. శ్రీనివాస్ గౌడ్**



**రామగిరి మేజర్ న్యూస్:** దివంగత మాజీ మంత్రి పరిటాల రవీంద్ర ప్రజల గుండెల్లో పదలంగా నిలిచారని మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ తెలుగు యువత అధ్యక్షుడు శ్రీధర్ నాయుడు రామగిరి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. పరిటాల రవీంద్ర 20వ వర్ధంతి సందర్భంగా మండలంలోని వెంకటాపురంలో పరిటాల రవీంద్ర ఘాటుకు పూలమాలవేసి నివాళులర్పించారు. పరిటాల రవీంద్ర అమర హై అంటూ నినాదాలు చేశారు. వారు మాట్లాడుతూ పరిటాల రవీంద్ర మంచి సేవలు చేసి ప్రజల్లో నిలిచారని తెలిపారు. అలాగే రాజకీయంగా కాకుండా సేవాభావంతో ఆయన ముందుకు వెళ్లాలని వారు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయన చూపిన బాటలోనే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరూ ముందుకు వెళ్లామని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు చిత్తరంజన్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పేపర్ శ్రీనివాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలికలు ఉన్నత చదువులు చదవాలి..

## – కదిరి ఆర్డీవో ఎన్ఎస్ఎస్ శర్మ

కదిరి, మేజర్ న్యూస్: ఆడపిల్లలు ఉన్నత విద్యావంతులుగా ఎదిగి సమాజంలో హుందాగా ఉజ్వల భవిష్యత్తును అందుకోగలరని కదిరి ఆర్డీవో ఎన్ ఎస్ఎస్ శర్మ అన్నారు అన్నారు. సమత స్వచ్ఛంద సంస్థ, ఐసిడిఎస్ కదిరి ప్రాజెక్టు సంయుక్తంగా కదిరి ప్రభుత్వ బాలి కల ఉన్నత పాఠశా లలో జాతీయ బాలిక దినోత్సవం శుక్రవారం నిర్వ హించడం జరిగింది. కదిరి రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శర్మ ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శర్మ మాట్లాడుతూ స్వేచ్ఛగా చదువుకునే వాతావరణం, సాధి కారికంగా ఎదగడానికి కనీస వసతులు, రక్షణ చట్టాలు పకడ్బందీగా అమలు జరిగితే అని అన్నారు. అనంతరం సమత స్వచ్ఛంద సంస్థ బాల్య వివాహాలు, బాల కార్మికులపై రూపొం దించిన నాలుగు రకాల గోడ పత్రికలను ఆర్డిఓ ఆవిష్కరించి పిల్లలతో ప్రతిజ్ఞ కూడా చేయించారు. కదిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ రాధిక మాట్లాడుతూ ఆడపిల్లల లింగ నిష్పత్తిని పెంచడానికి కేంద్రం భేటీ బచావో బేటి పడావో, సుకన్య సమృద్ధి యోజన, బాలికా సమృద్ధి యోజన వంటి పథకా లను తీసుకొచ్చింది అని చెప్పారు. సమత స్వచ్ఛంద సంస్థ జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీనివాసులు నాయి డు మాట్లాడుతూ ఉన్నత విద్యలో బాలికల శాతాన్ని పెంచాల్సిన అవసరం ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వై జర్ మమత, ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యా యురాలు ముని కుమారి, సమత స్వచ్ఛంద సంస్థ కౌన్సిలర్ ఉమా శంకర్ రెడ్డి, కమ్యూ నిటీ మొబిలైజర్లు బాబ్జాన్, మౌనిక పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన మాజీ మంత్రి పల్లె



నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ మండలం లో పలు రోడ్డు ప్రమా దాలకు గురై తీవ్రంగా గాయపడి అనంతపు రం సవేరా ఆసుపత్రి లో చికిత్స పొందు తున్న రెడ్డిపల్లి గ్రామానికి చెందిన సంచుల నారాయణ రెడ్డి ,అతని కోడలు చంద్రకళ ను శు క్రవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిపై సవేరా ఆసుపత్రి వైద్యులతో అడిగి తెలుసుకు న్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. త్వరగా కోలుకుని ఆరోగ్యక రంగా జీవితం ఆనం దంగా గడపాలని ఆకాంక్షించారు. అక్కడే నియోజకవర్గానికి చెందిన పలువురునీ పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సవేరా ఆస్పత్రి వైద్యులను కోరారు.

# రోడ్డు భద్రత మాసోత్సవాలపై అవగాహన



కదిరి ,మేజర్ న్యూస్ : రహదారి భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా శు క్రవారం పట్టణంలో వాహన డ్రైవర్లు యజ మానులు, ప్రజలకు జాతీయ రహదారుల మాసోత్సవాలపై అవగాహన కార్యక్రమాన్ని కదిరి ఎం వి ఐ వరప్రసాద్, కదిరి ఏ ఎం విఐ ప్రసాద్, కదిరి పట్టణ సీఐ నారాయణరెడ్డి, కదిరి అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్ సిఐ నిరంజన్ రెడ్డి లో అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. మాసోత్సవాల ప్రాముఖ్యతను డ్రైవర్లకు వివరించారు. సందర్భంగా అన్ని రోడ్డు భద్రత, పాటించాల్సిన అంశాలపై కరపత్రాలను పంపిణీ చేశారు. వాహనం నడిపే సమయంలో డ్రైవర్లు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

## – వైద్యులు అశోక్ రెడ్డి, రేణుక రెడ్డి



కదిరి, మేజర్ న్యూస్: ప్రతి బాలిక బాగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించి అన్ని రంగా ల్లో రాణించాలని వైద్యులు డాక్టర్ అశోక్ రెడ్డి, డాక్టర్ రేణుక రెడ్డిలు సూచించారు. కదిరి రూరల్ పరిధి లోని ఎరుకలవాండ్ల పల్లి సమీపంలో వున్న హరీష్ పాఠశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ యం.యస్. కిరణ్ అధ్యక్షతన జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా హాజరైన వైద్యులుమాట్లాడుతూ ప్రతి బాలిక ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ మంచి పౌష్టికాహారం తీసు కోవాలన్నారు. బాలికలు పౌష్టికా హారం తీసుకోవడం వల్ల భవిష్యత్తులో అర్యోగ సమస్యలు రావని సూచించారు. పౌష్టికాహారం తీసుకోవడంవల్ల జ్ఞాపకశక్తి బాగా పెరుగుతుందని చెప్పారు. అలాగే చిన్నప్పటినుండే యోగా, వ్యాయామం చేస్తుంటే శారీరక ధ్రుడత్వం పెరిగి ఆరోగ్యంగా ఉండవ చ్చని పేర్కొన్నారు. కాగా చిన్న వయస్సులో వివాహం చేసుకుంటే వచ్చే ఆరోగ్య సమస్యల గురించి విద్యార్థిను లకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కందుల కేంద్రం ప్రారంభం

తాడిమర్రి మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని శివంపల్లి రహదారిలో ఉన్న రైతు సహకార మిల్లులో కందుల కేంద్రాన్ని ఏపీ మార్క్ ఫెడ్ మరియు నా ఫె డ్ ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లా మేనేజరు గీతమ్మ ఘనంగా ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుతము కందులు క్వింటాళ్ల దర 7550/- రూపాయలు ఉన్నదని తేమ శాతం 12% లోపల ఉండవలెనని తేమ శాతం ఇలా ఉంటే కనిష్ట ధర ఉంటుందని తెలిపారు కందుల రైతులు రైతు సహకార వేరుశనగ మిల్లుకు తెచ్చేట ప్పుడు ఆధార్ కార్డు జిరాక్స్ , బ్యాంకు అకౌంట్ బుక్ జిరాక్స్ తీసుకుని రావాలని రైతులు కందులు అమ్మిన పది రోజుల తర్వాత రైతు తమ అకౌంట్లోకి జమ చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో రైతు భరోసా సిబ్బంది విజయభాస్కర్ , టీంలీడర్ విశ్వనాథ్ రెడ్డి, సంఘం అధ్యక్షుడు నిడిగల్లు వరప్రసాద్, గౌరవాధ్యక్షుడు చింతల నారాయణరెడ్డి, డైరెక్టర్లు మద్దెలచెరువు హరి, వెంకటేష్, రఘు,సుదర్శన వేణు,రైతులు పాల్గొన్నారు.



# పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకో వాలని సహాయ సంచాలకులు డాక్టర్ ప్రసన్నబాయి డాక్టర్ బాల నాయక్ తెలిపారు. పశు సంవర్ధక శాఖ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 20 నుండి 31 వరకు గ్రామాల్లో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపా రు. కార్యక్రమంలో భాగంగా రెడ్డివారి పల్లి నాయనివారిపల్లెలో లేగ దూడలకు ఏలిక పాముల మందు, పశు వులకు జలగ మందు, గొర్రెలు మేక లకు నట్టల నివారణ మందు, గొర్రెలు మేకలకు మశూచి టీకాలు, పెరటి కోళ్ల కు కొక్కెర వ్యాధి టీకాలు, పశువులలో గర్భకోశ వ్యాధులకు చికిత్సలు అందించ నున్నారు. మొత్తం గ్రామాలలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నా రు. పశువైధ్యులతో కూడిన బృందాలు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం గ్రామాల్లో శిబిరాలు ఏర్పాటు చేసి సేవాలందిస్తా రన్నారు. గ్రామ స్థాయి పశు వైద్య సిబ్బంది ద్వారా ఇప్పటికే పశుపోషకులు, పాడి రైతులకు తెలియజే శారన్నారు. పాడి రైతులందరూ ఉచిత పశు



ఆరోగ్య శిబిరాల ద్వారా తమ పశువు లకు తగిన వైద్య సేవలు పొం దవల సిందిగా కోరుతున్నా మన్నారు. పశువులలో జలగ వ్యాధిని వారణ మందులు వాడకం ద్వారా పాల దిగుబడి పెంపొందే అవకా శాలు ఉన్నాయన్నారు. లేగ దూడలలో ఏలిక పాముల నివారణ ద్వారా మరణాలు అరికట్టవచ్చు అని అధికారులు తెలిపారు. ఈ కా ర్య క్రమంలో పశువర్ధక శాఖ సహాయకులు గోపాలమిత్రలు పాల్గొన్నారు.

# ఆడపిల్లలు బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

## - సీడీపీఓ నాగమల్లేశ్వరి



మడకశిర,, మేజర్ న్యూస్ : నేటి సమాజం లోతల్లి తండ్రులు ఆడపి ల్లలను చదివించి వారిని ప్రోత్సహిం చాలని సీడీపీఓ నాగమల్లేశ్వరి తెలిపారు. మండల పరిధిలో ని ఆమిదాల గొంది గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు., ఈ కార్యక్రమంలో సిడిపిఓ నాగమల్లేశ్వరి మాట్లాడుతూ, చాలా బేటి బచావో,-బేటి పడావో అంటే ఆడపిల్లను రక్షించండి-ఆడపిల్లను చదివించాల న్నారు.. ఆడపిల్లలు బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆమె సూచించారు. .ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఓ, హెచ్ఎం నాగరాజు , టీచర్ రమేష్ బాబు, సూపర్వైజర్ శంకరమ్మ , మహిళా పోలీస్ హరిత, ఏఎన్ఎం విమల పంచాయతీ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం



గాండ్లపెంట, మేజర్ న్యూస్ :గాండ్లపెంట మండలం లోని చిన్న మిట్ట శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ హామీ మేరకు రూ. లక్ష విరాళం అందిం చారు. డాక్టర్ బత్తుల హరి ప్రసాద్ మంచి హృదయానికి ధన్య వాదాలు తెలుపుతూ వారికి వారి కుటుంబ సభ్యులకు ఆయురా రోగ్యాలు అష్టైశ్వ ర్యాలు ఆ దేవదేవుడు అయ్యప్ప స్వామి వారికి ప్రసాదించాలని ఆలయ కమిటీ సభ్యులు మరో సారి ధన్యవాదాలు తెలిపారు.

# బాలికలు అన్ని రంగాలలో పోటీ పడాలి



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : బాలికలు అన్ని రంగాలలో పోటీ పడాలని ఐసిడిఎస్ అధికారులు తెలి పారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శుక్రవారం కస్తూరిబా బాలికల విద్యాలయం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో బాలి కలను ఉద్దేశించి సూపర్వైజ ర్లు నర సమ్మ ,లక్ష్మి, మౌలాబి బాలికల హక్కులు, విద్య, ఆరోగ్య, భద్రత పై అవగాహన కల్పించారు. లింగ పక్షపాతాలను తొలి గిస్తూ.. బాలికల కు సమాన అవకాశలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం జనవరి 24వ తేదీన జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలిక దినోత్సవం

తలుపుల, మేజర్ న్యూస్: జాతీయ బాలికా దినోత్సవం పురస్కరిం చుకొని శుక్రవారం తలుపుల మండల కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వై జర్ దీప ఆధ్వర్యంలో బాలిక దినోత్సవం నిర్వ హించారు. విద్యా ర్థులు అంగన్వాడి టీచర్లు ర్యాలీగా పుర వీధుల్లో నినాదాలు చేసుకుంటూ స్థానిక మూడు రోడ్లు కూడలికి చేరుకొని అనంతరం మాన వహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. బాలికల హక్కులు ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీ డీవో రమానాయక్, జి ఎం ఎస్ కే లు కవిత, గౌతమి పాల్గొన్నారు.



### పరిటాల రవి ఘాట్‌లో నివాళులు అర్పించిన

# టీడీపీ జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్

**అనంతపురం, మేజర్ న్యూస్ :** హిందూపురం ఎంపీ బికె పార్థసారథి, అనంతపురము ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు అంజినప్పలతో కలిసి పరిటాల ఘాట్ వద్ద వెంకటశివుడు యాదవ్ ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ లను కలిసిన వెంకటశివుడు యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు అనంతపురము జిల్లాలో పార్టీ జెండా పట్టుకోవలంటే కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేశారు, అలాంటి సమయంలో పరిటాల రవి పార్టీలో చేరడంతో అందరికీ ధైర్యాన్ని నింపారు. అప్పటి నుండి పార్టీ ఎక్కడా ఇబ్బందులకు



గురికాలేదు. 20 ఏళ్లు అయినా కూడా ప్రజల్లో ఆయనకు జనాభిమానం తగ్గలేదు అని ఏర్పాటుచేసిన సభలో వెంకటశివుడు యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడుబీ ముంటిమడుగు కేశవరెడ్డి, రాష్ట్ర



కార్యనిర్వాహ కార్యదర్శి ఎద్దులపల్లి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, కె. రామలింగారెడ్డి, రాయల్ మురళి, మాజీ గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ జియారత్ గౌస్ మోద్దీన్, జిల్లా ప్రచార కార్యదర్శి కూచి హరి, పార్టీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ ఎన్నికల అధికారిగా ఎంపికైన జిల్లా కలెక్టర్‌ను అభినందించిన సీపీఐ నాయకులు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** ఉత్తమ ఎన్నికల అధికారిగా జిల్లా కలెక్టర్ బి వినోద్ కుమార్‌ను శుక్రవారం కలెక్టరేట్లో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి సి. జాఫర్, జిల్లా సహాయ కార్యదర్శి పి. నారాయణ స్వామి, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి. కేశవరెడ్డి, చేతి వృత్తిదారుల సంఘం వర్కింగ్ అధ్యక్షులు సి. లింగమయ్య అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సి. జాఫర్ మాట్లాడుతూ గడిచిన సార్వత్రిక ఎన్నికలలో చైతన్యవంతం చేయడం ఓటర్ లిస్ట్ ల జాబితాలో సవరణలో జాగ్రత్తలు తీసుకోవడం వంటి అంశాల ప్రతిపాదనపై ఉత్తమ ఎన్నికల అధికారిగా అనంత జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఎంపిక అవ్వడం పట్ల అనంత జిల్లాకే గర్వకారణమన్నారు. సందర్భంగా సిపిఐ జిల్లా సమితి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టి. రంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి డి.పెద్దయ్య, పెరుగు సంగప్ప, చిన్న రాయుడు, మల్లెల శ్రీనివాసులు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి బి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

**వ్యవసాయ కూలీల వలస బాటను నివారించాలి – కలెక్టర్‌కు సీపీఐ విజ్ఞప్తి**

వ్యవసాయ కూలీల వలస బాటను నివారించాలని,ఉపాధి హామీ చట్టాన్ని పారదర్శకంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌ను సీపీఐ నాయకులు కోరారు. వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో వ్యవసాయ పనులు లేనందున వ్యవసాయ కూలీలు,పేదలు వలస బాట పట్టారన్నారు. క్షేత్రస్థాయి సిబ్బందిపై కక్ష సాధింపులు, వేధింపులు నివారించాలని కోరారు.

## బాలికలు అన్ని రంగాల్లో ఎదగాలి

### డియంహెచ్ఓ డాక్టర్ ఈ బీ దేవి



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటాపురం గ్రామము బుక్కరాయసముద్రం మండలం నందు పాఠశాల ద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో భాగంగా ర్యాలీ మరియు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బీ దేవి మాట్లాడుతూ "బాలికల ఉజ్వల భవిష్యత్తు మరియు సాధికారత కోసం "అన్న నినాదంతో బాలికా దినోత్సవం నిర్వహించడం జరుగుతున్నదని తెలియజేశారు, సమాజంలో బాల బాలికలు ఇద్దరు సమానమేనని, అమ్మలేని సమాజం అనాథ అవుతుందని, సమాజంలో ప్రతి సందర్భంలోనూ స్త్రీ అమ్మగాను, చెల్లి గాను, అక్కగాను, ప్రతి కుటుంబంలో ఉండాలని కోరుకుంటారని అలాంటప్పుడు పుట్టుక సందర్భంలో ఆడ శిశువును వద్దనుకోవడం దురదృష్టకరమని తెలియజేశారు. అలాగే బాలికలు అన్ని రంగాల్లో ముందుం డాలని ఎందులోనూ తీసిపోని విధంగా ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని,విద్య పట్ల శ్రద్ధ కనబరచాలని విద్యతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ నారాయణస్వామి, కొర్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని, పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ శ్రీనివాసులు,డెమో త్యాగరాజు,ఆరోగ్య విద్యా బోధన అధికారి గంగాధర్,హెల్త్ ఎడ్యుకేటర్ పర్వీన్, సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్యవివాహాలతో కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : యల్లనూరు మండలం తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు హెల్త్ సూపర్ వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో లింగ నిర్ధారణ, లింగ వివక్షత పై శుక్రవారం అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ బాలికలకు చిన్న వివాహం చేస్తే సరైన శరీర ఎదుగుదల లేక రక్తహీనతకు గురై పుట్టే పిల్లలకు కూడా ప్రమాదని సూచించారు. విద్యార్థినిలు ప్రతి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ముఖ్యంగా రుతుక్రమ సమయంలో జాగ్రతలు పాటించాలని, రక్తహీనతకు గురికాకుండా ప్రతి గురువారం ఐరన్ ట్యాబ్లెట్ తీసుకోవాలని, మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. విద్యార్థినిలకు కుష్టువ్యాధి కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ రాధ, టీచర్ చాముండేశ్వరి ఎంఎల్‌హెచ్‌పీ భాను ,ఏఎన్‌ఎం జస్మిన్ బేగం,ఆశా కార్యకర్తలు పద్మావతి, శమంతకమణి పాల్గొన్నారు.

## రిపబ్లిక్ డే వేడుకలకు లేపాక్షి విద్యార్థి

లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని నీలం సంజీవరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం అనగా మార్చి 2024 10వ తరగతి పరీక్షలలో మండలంలో మొదటి స్థానం పొందినటువంటి పాఠశాల విద్యార్థి యు సాయికిరణ్ అనే విద్యార్థికి రిపబ్లిక్ డే ఉత్సవాలలో పాల్గొనవలసిందిగా గవర్నర్ కార్యాలయం నుంచి రావడం జరిగిందని ఈ సందర్భంగా స్థానిక ఎమ్మార్వో సౌజన్య లక్ష్మి, ఎంపీటీవో నరసింహం మూర్తి, నాగరాజు నాయక్, కుళ్లాయప్ప, ప్రధానోపాధ్యాయులు వివిసి గిరి, బోధన మరియు బోధనేతర సిబ్బంది విద్యార్థిని అభినందించడం జరిగినది.



## కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య



యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి గుడిపాడు గ్రామం సాగర్ సిమెంట్ కర్మాగారం లోని క్వాటర్స్ లో కుటుంబ కలహాలతో శుక్రవారం శైలజ (39)అనే వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు కాలనీవాసులు తెలిపారు. కర్మాగారం నందు ప్రాసెసింగ్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న చక్లరెడ్డి కుటుంబం చాలా కాలం నుండి ఇక్కడే నివసిస్తున్నట్లు వారు తెలిపారు. వీరికి ఇద్దరు కూతుర్లు ఉన్నారని వారు తెలిపారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116



## లాటరీ ప్రక్రియ ద్వారా మద్యం షాపులు కేటాయింపు

పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్యసా యి జిల్లాలోని కల్లుగీత కార్మికులకు కేటాయించిన పది మద్యం దుకాణాలకు లాటరీ ద్వారా ఎంపిక ప్రక్రియ చేపట్టారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎక్సైజ్ అధికారి గోవిందు నాయక్, బీసీ వెల్ఫేర్ అధికారి గంగాద్రి తదితరుల సమక్షంలో లాటరీ ప్రక్రియ నిర్వహించారు. కల్లుగీత కులాల వారికి ప్రభుత్వం 10% మద్యం దుకాణాలను రిజర్వ్ చేయగా రాష్ట్ర ప్రభుత్వం 335 దుకాణాలకు ప్రత్యేకమైన నోటిఫికేషన్ జారీ చేసింది. అందులో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లాకు సంబంధించి గౌడ్, ఈడిగ, గౌడ అనే మూడు కళ్ళు గీతోప కులాలను గుర్తించి వారికి తొమ్మిది మద్యం దుకాణాలను కేటాయించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఆయా కులాలకు చెందిన వారికి దుకా ణాలను లాటరీ ప్రక్రియ ద్వారా ఎంపిక చేశారు.

## ప్రజాస్వామ్యం ఓటు హక్కుపై విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమం

యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం వాగ్దేవి పాఠశాల, జెసి దివాకర్ రెడ్డి కళాశాల యందు శుక్రవారం తహశీల్దార్ ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రజాస్వామ్యం ఓటు హక్కు అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. అనంతపు రం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వారి ఆదేశానుసారం ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ప్రతాపరెడ్డి తెలిపారు. విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా పరిటాల రవి వర్ధంతి

-20 ఏళ్లు గడచినా పరిటాల రవీంద్రపై తరగని అభిమానం
-అలుపెరుగని పోరాట యోధుడు పరిటాల రవీంద్ర
-టిడిపి నాయకులు





**ధర్మవరం మేజర్ న్యూస్:** పెనుగొండ మాజీ శాసనసభ్యులు,మాజీ మంత్రివర్యులు కీర్తిశేషులు పరిటాల రవీంద్ర 20 వర్ధంతి సందర్భంగా ధర్మవరం పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ధర్మవరం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పరిటాల రవీంద్ర గారి చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో గల పేషెంట్లకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ పరిటాల రవీంద్ర పుట్టుకే ఒక చరిత్రఅని 1991లో ధర్మవరం పట్టణంలో అరాచక శక్తులు రాజ్యమేలుతున్న తరుణంలో పరిటాల రవీంద్ర రాజకీయాలలోకి ప్రవేశించి అరాచక శక్తులను అణిచివేసి ధర్మవరం నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పడంలో ఆయన చేసిన కృషి అనితర సాధ్యమని,ధర్మవరం నియోజకవర్గంలో ఫ్యాక్షన్ ఉన్నటువంటి గ్రామాలన్నీ నేడు ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నారని అది పరిటాల రవీంద్ర నాడు చేసిన చొరవేనన్నారు. తెలుగుదేశం పార్టీకి ఎనలేని కృషి చేసిన పరిటాల రవీంద్ర గారు కార్యకర్తల కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయక తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన వ్యక్తి పరిటాల అన్నారు. పరిటాల రవీంద్ర ఉమ్మడి అనంతపురం జిల్లాని తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా మలిచిన వ్యక్తి పరిటాల రవీంద్ర అని అటువంటి మహోన్నతమైన వ్యక్తి కొన్ని అరాచక శక్తుల చేతులలో అంతమవ్వడం బాధాకరమని తెదేపా నాయకులు అన్నారు. నేటికి పరిటాల రవీంద్ర గారు వీరమరణం పొంది 20 సంవత్సరాలు గడచిన ప్రజలకు,తెలుగుదేశం పార్టీకి ఆయన చేసిన సేవలు మరువలేనివని ఆయన వీరమరణం పొందినా ప్రతి ఒక్క కార్యకర్త గుండెల్లో నేటికీ చిరస్మరణీయుడిగా జీవించే ఉన్నాడని ఈ సందర్భంగా తెదేపా నాయకులు అన్నారు.

# నారాయణ కాలేజీ విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలి

-రక్షణ చర్యలు లేకుండా కాలేజీ కి అనుమతి ఇచ్చిన అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలి
- రాంభూపాల్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** నారాయణ కాలేజీ లో ఆత్మహత్య చేసుకున్న చరణ్ కుటుంబాన్ని ఆదుకోవాలని యాజమాన్యాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి రాంభూపాల్ డిమాండ్ చేశారు. ఆవులు మేపుకుంటూ ఇద్దరు కొడుకులను చదివించుకుంటున్న వెంకటనారాయణ కుటుంబానికి శోకం మిగిలిందన్నారు. 28 లక్షలకు పైగా అప్పుల్లో కూరుకుపోయిన ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాల ఆదుకోవాలని కోరారు.అనంతపురం నారాయణ కళాశాల భవనం నుండి దూకి మరణించిన విద్యార్థి చరణ్ కుటుంబాన్ని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాంభూపాల్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరమేష్, జిల్లా కార్యదర్శి ఎన్. నాగార్జున నేడు బత్తలపల్లి లో విద్యార్థి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పులు చేసి పిల్లలను చదివిస్తున్న తల్లి తండ్రులకు దుఃఖం మిగిలుస్తున్న కార్పొరేట్ కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కళాశాలలో ఫీజులు చెల్లించలేదని గంటల తరబడి విద్యార్థిని నిలబెట్టడంతో చరణ్ మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకోవడం విషాదం అన్నారు. కళాశాలకు కనీసం రక్షణ ఏర్పాట్లు వున్నాయా అని పరిశీలించకుండా అనుమతి ఇచ్చిన అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా కనీసం రెండు లేదా మూడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలను రెసిడెన్సియల్ కళాశాలలుగా ఏర్పాటు చేసి కార్పొరేట్ వ్యాపారాన్ని అడ్డుకోవాలన్నారు. ప్రైవేటు కాలేజీల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించిక పోతే పార్టీలు విద్యార్థి సంఘాలను కలుపుకుని ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున జిల్లా ఉపాధ్యక్షులు దామోదర్, ఎస్ఎఫ్ఐ ఎస్కే యూనివర్సిటీ అధ్యక్ష, కార్యదర్శులు వంశీ, మోహన్ విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించారు.

# దళిత కౌలు రైతు హఠాన్మమరణం

గ్రామ సర్పంచ్, దళిత సంఘాల నాయకులు నివాళులు

**కూడేరు, మేజర్ న్యూస్ :** స్థానిక మండల పరిధిలోని కమ్మూరు గ్రామం నందు దళిత యువరైతు మిద్దె రామకృష్ణ గుండె నొప్పితో గురువారం రాత్రి మరణించినట్లు మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు మిద్దె రామకృష్ణ గతంలో గ్రామ సచివాలయ వాలంటీర్లుగా పని చేసేవాడని ఆయన రెండు ఎకరాలు భూమిని కౌలుకు తీసుకొని పంటలు పండించేవాడని, గురువారం వరిమడిని పంట సాగు చేయడానికి దుక్కి దున్ని సాయంత్రం వ్యవసాయమును ముగించుకుని ఇంటికి రాగా అకస్మాత్తుగా గుండె నొప్పి రావడం తో మృతుడు కుటుంబ సభ్యులకు తెలియజేయగా ఇంటి దగ్గరే ఒక్కసారిగా కుప్పుకూలి క్రిందికి పడిపోవడంతో రామకృష్ణ తల్లి లక్ష్మమ్మ, మృతుని తమ్ముళ్లు మిద్దె పరంధామా, మిద్దె ఆనంద్ సమీప బంధువులు గమనించి వెంటనే అనంతపురం ప్రభుత్వ వైద్యశాలకు హుటాహుటిన ప్రైవేటు వాహనం నందు తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు, మిద్దె రామకృష్ణ (38) మరణించినట్లు విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ఎక్కులూరి చిన్న రంగారెడ్డి వైయస్సార్ పార్టీ నాయకులు మృతుని నివాసం దగ్గరకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను మృతుని భార్యను పరామర్శించి ఓదార్చారు. రామకృష్ణ దహన కాండములకు సంబంధించి 7000 రూపాయలు వరకు ఆయన కుటుంబ సభ్యులకు సర్పంచ్ రంగారెడ్డి అందజేశారు.



ఈ సందర్భంగా సర్పంచ్ చిన్న రంగారెడ్డి మాట్లాడుతూ మిద్దె రామకృష్ణ గత కొన్ని సంవత్సరాలుగా కౌలుకు సాగు భూమి తీసుకొని పంటల పండించేవాడని పంటలు కూడా అరకొరగా చేతికి రావడం పెట్టిన పెట్టబడులు కూడా అంతంత మాత్రమే చేతికి రావడంతో తీవ్ర ఇబ్బందులకు గురై గుండెపోటుతో మరణించినట్లు వారు బంధుమిత్రులు తెలిపారన్నారు. మిద్దె రామకృష్ణ మరణం తీరని లోటుగా ఆంధ్రప్రభ ఉరవకొండ నియోజకవర్గం పిసి ఇంచార్జ్ ఎం ఎర్రి స్వామి, సిపిఐ మల్లికార్జున, నారాయణపురం లక్ష్మన్న, దళిత నాయకులు, కుంటప్ప గారి వన్నూరప్ప, ఎల్ సి సంగప్ప, దాసరి గణేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, పల్లెక గారి ఎర్రి స్వామి, పూలకుంట నరేష్ లు ఆవేదన వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుని కి భార్య అనిత రెండు నెలల పసిపాప ఉన్నారని, ప్రభుత్వం మిద్దె రామకృష్ణ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వ అధికారులను ప్రజా ప్రతినిధులను వారు కోరారు.

# రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

- సిపిఐ నాయకులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ గుంతకల్లు మండల పార్టీ ఆధ్వర్యంలో రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అగ్రికల్చర్ కార్యాలయం నందు అగ్రికల్చర్ ఆఫీసర్ విజయకుమార్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పి. రాము రాయల్ అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, నియోజకవర్గ సహాయ కార్యదర్శి బి మహేష్, సిపిఐ మండల కార్యదర్శి పి రాము రాయల్, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి పి రామాంజనేయులు మాట్లాడుతూ రైతులు ఎండనకా వాననకా చల్లనక ఎన్నో కష్టనష్టాలు పడి పంటలు పండిస్తున్నారు. పంటల పండి పంటనుఅమ్ముకునే సమయానికి మధ్యవర్తులు దళారులు వ్యాపారుల చేతిలో మోసపోతున్నారు. కనుక ప్రభుత్వమే ఈ క్రాప్ బుకింగ్ తో సంబంధం లేకుండా రైతులు పండించినటువంటి ప్రతి గింజను ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయాలని అదేవిధంగా రైతులు పండించిన పంటను నిలువ చేసుకోవడానికి ప్రతి గ్రామంలో గిడ్డంగులు నిర్మించాలి. అదేవిధంగా రైతులు వ్యవసాయ పనిముట్లు , డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, ఎరువులు 90 శాతం సబ్సిడీతో ప్రభుత్వమే ఉచితంగా అందించాలి. ప్రభుత్వం వెంటనే అన్నదాత సుఖీభవ పథకం కింద సంవత్సరానికి 20000 అనే పథకాన్ని వెంటనే అమలుపరచాలని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, రైతు సంఘం మండల నాయకులు ఉమర్ భాష, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, జనసేవ దళ్ రాష్ట్ర ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ, మండల కమిటీ మెంబర్లు గురు స్వామి, సూర్యనారాయణ, సయ్యద్ భాష తదితరులు పాల్గొన్నారు.

# పొలంలోకి వస్తే అంత చూస్తా అని బెదిరించడంతో ఫిర్యాదు చేసిన మహిళ

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలం దుద్దెకుంట గ్రామానికి చెందిన లక్ష్మీదేవి బెలుగుప్ప పోలీస్ స్టేషన్లో తనపొలంలోకి వచ్చి తననే బెదిరిస్తున్నాడని తమ్మినేని భీమ లింగయ్యపై ఏఎస్ఐ రాందాస్ కు శుక్రవారం ఫిర్యాదు చేయడం జరిగింది. లక్ష్మీదేవి శుక్రవారం తన పొలంలో శెనగపంటను కోత మిషన్‌తో కోపిస్తుండగా, తమ్మినేనీ భీమలింగయ్య అను అతను పొలంలోకి అక్రమంగా ప్రవేశించి, పొలంలో పని చేస్తున్న కోత మిషన్ మరియు ట్రాక్టర్ లను వెనక్కి పంపించి తనను అసభ్య పదజాలంతో దూశించి, ఇంకోసారి పొలం లోకి వస్తేనీ అంతు చూస్తానని అని బెదిరించాడని అందువలన పోలీస్ స్టేషన్లో అతని మీద ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపింది. లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రామదాసు తెలిపారు.

# పుట్లూరు ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన రైతు సంఘ నాయకులు



**తాడిపత్రి మేజర్ న్యూస్:**పుట్లూరు మండల నూతన ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన ఈ. వి.వెంకట నరసింహా ని సిపిఐ రైతు సంఘం మరియు కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి.రామాంజినేయులు, రైతు సంఘం మండల కార్యదర్శి సత్తార్ గోపాల్ యాదవ్, మండల నాయకులు చిన్నకృష్ణ డు,ఎన్. గోపాల్ కృష్ణ, ఎ.చిన్న కుళ్ళాయప్ప, మరియు మండల నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎక్కువ శాతం మండల వ్యాప్తంగా రైతాంగ సమస్యలే వివిధ గ్రామాల లో పొలాలు,తోటల దగ్గర ఉన్నటువంటి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కాపర్లు, ఖరీదైన విద్యుత్ మోటార్లు, వైర్లు మోటార్లు వివిధ రకాల రైతుకు సంబంధించిన పరికరాలు దొంగలు దొంగతనం చేయడం జరుగుతున్నది విషయాన్ని తెలిపారు. దొంగతనాలను అరికట్టి సమస్యను పరిష్కరించాలని రైతులు ప్రశాంతంగా వ్యవసాయం పైన ఆధారపడి జీవించేలా స్వేచ్ఛను కలిగించాలని రైతులు పోలాల గట్లు దగ్గర పోలం రాస్తారు విషయం లో చిన్న చిన్న సమస్య ల తో గోడవలు పడుతూ ఇబ్బందులు పడుతున్నారు వాటి సమస్యలు పరిష్కరించాలని ఎస్సైని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు అంకిరెడ్డి కుల్లాయప్ప నాగపుల్లయ్య ఓబులేసు, ఓబుల్ రెడ్డి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలి

**- అర్బన్ వైద్యాధికారి డా. యశ్వంత్**



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తి గత పరిశుభ్రత పాటించడం , జబ్బు వచ్చిన వెంటనే సరియైన సమయంలో సరైన వైద్యులతో చికిత్స తీసుకోవడము ప్రతి ఒక్కరూ పాటించాల్సిన ఆరోగ్య సూత్రాలు అని రాయదుర్గం అర్బన్ వైద్యాధికారి డా.యశ్వంత్ మరియు మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ తెలియజేశారు. స్వచ్ఛ రాయదుర్గం, స్వస్థ రాయదుర్గం లో భాగంగా అర్బన్ పరిధిలోని 9 వ సచివాలయం ,డ్రైవర్ల కాలనీ లో శుక్రవారం ఆరోగ్య అవగాహన సదస్సు , బాలికా సంరక్షణ మరియు ఫ్రైడే డ్రైడే ఆవశ్యకత గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశు భ్రతను పాటించాలని అప్పుడే దోమ కాటు వల్ల కలిగే మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు కాక టైఫాయిడ్, కామెర్లు వంటి వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చు నని తెలిపారు. ప్రతి జబ్బు ప్రారంభము లో నే జ్వరము తో పాటు కొన్ని లక్షణాలతో మనకు హెచ్చరిక ను పంపుతుందని వాటిని గుర్తించి ఎటువంటి నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యం చేయించుకోవాలని సూచించారు. బాలికలంటే చిన్న చూపు తగదని , ప్రతి ఒక్క బాలికకు ఉన్నత విద్యను పొందే హక్కు, జీవించే హక్కు, రక్షణ హక్కు, అభివృద్ధి చెందే హక్కు ఉంటుందని , ప్రతి వ్యక్తి బాలికల హక్కుల రక్షణలో భాగస్వాములు అవు తూ వారి ఎదుగుదలకు కృషి చేయాలని తెలిపారు. దోమల నివారణలో ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యమని ప్రతి శుక్రవారము ఫ్రైడే డ్రైడే పాటించాలని , అప్పుడే దోమ కాటు వల్ల కలిగే జబ్బుల నుండి రక్షణ పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య బోధకులు కే.ఎల్. నారాయణ, హెల్త్ సూపర్ వైజర్ శాంతకుమారి , శానిటేషన్ సెక్రటరీ నరేష్ ,హెల్త్ సెక్రటరీ లు సరోజ, ఈశ్వరమ్మ , ప్రమీల మరియు ఆశా కార్యకర్తలు సుశీల, అంజినమ్మ, యశోద , జ్యోతి ,పద్మ పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలు పాటించండి

**-సురక్షితంగా గమ్యస్థానం చేరండి**

**-జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో ఎంవీఐ**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ప్రతి వాహన చోదకుడు రోడ్డు నిబంధనలు పాటించి , సురక్షితంగా గమ్యస్థానం చేరుకోవాలని రాయదుర్గం మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ విశ్వనాథ రెడ్డి పిలుపు నిచ్చారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం ఆయన వాహన డ్రైవర్లకు ముఖ్యంగా ఆటో మరియు ట్రాక్టర్ డ్రైవర్లకు సేవ్ విజన్ కంటి వైద్యశాలలో వైద్య నిపుణులు డాక్టర్ మురళి మోహన్ తో 15 మంది వాహన దారులకు కంటి పరీక్షలు చేయించారు. ఈ సందర్భంగా ఎంవీఐ మాట్లాడుతూ కంటి చూపు , దేహదారుఢ్యము మరియు ఆరోగ్యము అత్యంత అవసరమని , సకాలములో వాహనదారులు కావలసిన పరీక్షలు చేసుకోవటం తప్పనిసరి అని తెలియజేశారు. అంతే కాకుండా ఆటోలలో పరిమితి కి మించి ప్రయాణికులను తరలించ రాదని ,అలాగే ప్రమాదకరమైన రీతిలో ఆటో పైభాగాన ఎక్కించుకోవడం , అంతే కాకుండా స్కూలు పిల్లలను ఎక్కువ సంఖ్యలో తీసుకు వెళ్ళటము చట్టరీత్యా నేరమన్నారు. అతివేగం కూడా ప్రమాదకరమని తెలిపారు. అంతే కాకుండ డ్రైవింగ్



లైసెన్స్ , ఫిట్నెస్ సర్టిఫికెట్ లేకుండా మరియు మత్తు పదార్థములు ,మద్యము సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని సూచించారు. నిబంధనలను విస్మరించి వాహనాలు నడిపే వారు జైలు శిక్షకు గురి అయ్యే అవకాశముందని హెచ్చరించారు. అలాగే ద్విచక్ర వాహన దారులు తప్పని సరిగా హెల్మెట్లు ధరించాలని , కార్లు , ఇతర వాహన దారులు సీట్ బెల్టు ధరించడం తప్పని సరి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో రైతుల కళ్లలో ఆనందం





**-కృతజ్ఞతలు తెలిపిన రైతులు**

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం మండలం లోని చిగిచెర్ల రైతులు తమ పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని మంత్రి సత్తి కుమార్ యాదవ్ గారికి విజ్ఞప్తి చేయగా వెంటనే స్పందించి చీరలు తీసుకోవడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేశారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ జిల్లా అధికారులు, ఏపీ మార్క్‌ఫెడ్, మరియు నాఫెడ్ ప్రతినిధులతో చర్చించి, రైతులకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దీంతో శుక్రవారం చిగిచెర్ల గ్రామంలో ఏపీ మార్క్‌ఫెడ్ మరియు నాఫెడ్ ఆధ్వర్యంలో దళారుల వల్ల రూ. 6000కే పంటలను అమ్మాల్సి వచ్చిన రైతులకు తగిన రక్షణగా, పంటలకు రూ. 7550 మద్య గిట్టుబాటు ధర ఖరారు చేసి కొనుగోలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు గ్రామానికి వెళ్లి అధికారులు రైతులతో చర్చించి రైతుల ఆమోదం మేరకు గిట్టుబాటు ధర లభించేలా చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు గారు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యమని పేర్కొంటూ ప్రతి రైతు శ్రమకు తగిన విలువ అందేలా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందనీ తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉపనేసిన పల్లి సర్పంచ్ బి.ముత్యాలప్ప,చిగిచెర్ల సర్పంచ్ బాబాయ్ ,బీజేపీ నాయకులు అంగజాల రాజశేఖర్ ,బీజేపీ నాయకులు కార్యకర్తలు మరియు జిల్లా అధికారి గీత గారు, ఏ డీ కృష్ణయ్య, డీసీఎంఎస్ ఇంద్రసేన , ఎంఈఓ ముస్తఫా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**తాడిపత్రి మేజర్ న్యూస్**:డ్రగ్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమని తాడిపత్రి ఎక్సైంజ్ పోలీసులు నిర్వహించారు. పెద్దపప్పూరు మండలంలోని జూటూరు గ్రామంలోని జడ్పీ హైస్కూల్ నందు అబ్యూస్ "డ్రగ్ ఫ్రీ ఆంధ్ర ప్రదేశ్", డ్రగ్స్ అడిక్షన్ అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించినట్లు ఎక్సైంజ్ సీఐ జి. నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు డ్రగ్స్ తీసుకుంటే కలిగే దుష్పరిణామాలు, దాని పర్యవసానాలు తెలిపారు. ఎవరైనా డ్రగ్ సరఫరా గాని అదేవిధంగా తీసుకున్నట్లయితే వాటికి సంబంధించిన వివరాలను తెలియజేయాలన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తును మంచిగా నిర్మించుకోవాలని, ఎలాంటి చెడు ప్రవర్తనలకి,దురావాట్లకు లోను కాకూడదని విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్ నిర్మూలనకు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. అలాగే ఎన్డిపిఎస్ చట్టం యొక్క పరిణామాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు వివరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైంజ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భేటీ బచావో భేటీ పడావో

# పథకాన్ని ప్రారంభించి పది సంవత్సరాలు

**- సుకన్య సమృద్ధి యోజన అకౌంట్ ఓపెన్ చేసిన హెడ్ పోస్ట్ మాస్టర్ మార్కండేయ**



**హిందూపురం మేజర్ న్యూస్:** –జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శుక్రవారం హెడ్ పోస్ట్ ఆఫీస్ లో సుకన్య సమృద్ధి యోజన అకౌంట్స్ ఓపెన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా హెడ్ పోస్ట్ మాస్టర్ మార్కండేయ మాట్లాడుతూ ఈ స్కీం ప్రారంభించి ఇప్పటికీ 10 సంవత్సరములు గడిచింది అన్నారు. మన ప్రధాని నరేంద్ర మోడీ ఆడపిల్ల భవిష్యత్తును దీర్ఘ దృష్టితో ఉంచుకొని భేటీ బచావో భేటీ పడా వో పథకాన్ని సరిగ్గా పది సంవత్సరాల క్రితం అనగా 2015న ప్రారంభించడం జరిగిందన్నారు. బాలికల సంరక్షణపై శ్రద్ధ పెట్టి వారి ఉన్నత విద్యా అవకాశాలు పెంచి తద్వారా మహిళా సాధికారత ను, సమానత్వాన్ని సాధించాలి అన్నది వారి ఆశయమని తెలియజేశారు. సీఐ జనార్ధన్ అదేవిధంగా సీఐ ఆంజనేయులు వారి కూతుర్ల పేరు మీద సుకన్య సమృద్ధి యోజన అకౌంటు ఓపెన్ చేయడం జరిగినది. వారికీ పోస్టుమాస్టర్ మార్కండేయ పాస్ బుక్కులు అందచేయడం జరిగినది. సందర్భంగా సిఐలు మాట్లాడుతూ ఈ స్కీము ఆడపిల్లలకు ఎంతో బాగా ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ మెన్ శ్రీనివాసులు, సిబ్బంది అందరూ పాల్గొన్నారు .

# విద్యుత్ మీటర్ల రీడర్స్ యూనియన్

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** విద్యుత్ మీటర్ల రీడర్స్ యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను నగరంలోని ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఆవిష్కరణనకు ముఖ్య అతిథిగా రాజేష్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు వస్తున్న నేపథ్యంలో మీటర్ రీడర్లు ఉపాధి కోల్పోయే అవకాశం ఉందన్నారు. మీటర్ రీడర్ల ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం చొరవచూపాలన్నారు. ఇప్పటికే కాంట్రాక్టర్ల ద్వారా మీటర్ రీడర్లు చాలా నష్టపోయారన్నారు. ఎస్క్రో అకౌంట్ ద్వారా వేతనాలు శనివారం ఇవ్వాలన్నారు. ఇలాంటి సమస్యపై ఫిబ్రవరి 20వ తారీఖున విజయవాడలో జరిగే మీటర్ రీడర్స్ రాష్ట్ర మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందిస్తామన్నారు. ఈ మహాసభల్లో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,యునైటెడ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు రమాదేవి,ఏఐటియుసి నాయకులు దుర్గాప్రసాద్,మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి రమేష్ బాబు,వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్,అనంతపురం అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, నాయకులు దస్తగిరి,సలీం తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఓపి కష్టాలు







**ఓపి అందకనే వెనుదిరిగిన రోగులు**

**అభా యాప్ చేయాలంటూ అధికారుల ఒత్తిడి**

**అవస్థలు పడిన రోగులు**

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అను బంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో శుక్రవారం ఓపీ కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. అధికారులు ఒక్కసారిగా ఓపిని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం సూచించిన అభయాప్ ద్వారా అందించాలని నిబంధన పెట్టడంతో ఒక్కసారిగా వందల సంఖ్యలో రోగులు సూపర్ స్పెషాలిటీ కి చేరుకోవడంతో వారు తీవ్ర అవస్థలు పడ్డారు. శుక్రవారం ఉదయం 8:30 గంటల సమయానికే ఓపి కోసం వేచి ఉన్న రోగులు మధ్యాహ్నం 11:30 గంటలు అవుతున్న 100 మందికి కూడా అందించలేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది. దీంతో 12:30 గంటల సమయంలో ఒక్కసారిగా అక్కడ విధులు నిర్వహించే వైద్యులు వెళ్లిపోయారు. దీంతో రోగులు తీవ్ర ఆందోళనలను వ్యక్తం చేశారు. వైద్యులు వెళ్లిపోయిన తర్వాత ఓపీలు తీసుకొని తాము ఏమి చేసుకుంటామంటూ సిబ్బందిపై దాడికి యత్నించారు.

**కనీస అవగాహన లేని అధికారులు**

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సంబంధించిన కనీసం లేకుండా రోజురోజుకు పరిస్థితి దౌర్భాగ్యంగా మారింది. అనేకసార్లు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో జరుగుతున్న వ్యవహారంపై కథనాలు ప్రచురించిన వారు స్పందించనే పాపాన పోవడం లేదు. అయినా ఏమైతదని అన్న ధీమాతో వారు ఉన్నారు. పేద ప్రజల ప్రాణాలు అంటే వారికి లెక్క లేదు. ఇటీవల డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డి వెంకటేశ్వరరావు ఉదయం 9 గంటల నుంచి 4 గంటల వరకు విధులు నిర్వహించాలని సూచనలు చేసిన ఒక్కరంటే ఒక్క వైద్యుడు కూడా అందుబాటులో లేకపోవడం దౌర్భాగ్యంగా మారింది. వారిని అదుపు చేయాల్సిన ఉన్నతాధికారులే సరైన సమయాన్ని అక్కడ కేటాయించక పోవడంతో పరిస్థితి దారుణంగా మారింది.

**స్పృహ కోల్పోయిన రోగి**

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిన రామగిరి కి చెందిన అర్పని అనే బాధితురాలు ఒక్కసారిగా స్పృహ కోల్పోయి కింద పడిపోయింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు క్యూ లైన్ లో వేచి ఉండడంతో ఆమె అపస్మారక స్థితికి వెళ్లి కింద పడిపోయింది. దీంతో అక్కడ ఉన్నవారు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వైద్యులు వెళ్ళిపోతే తాము ఓపి తీసుకొని ఏమి తీసుకోవాలంటూ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు తమ పంతాను మార్చుకొని రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.





## వంద వర్ధంతులైనా.. పరిటాల రవిని జనం మర్చిపోరు

**పరిటాల రవి ఒక వ్యక్తి కాదు.. ఆయన ఒక శక్తి**

**పరిటాల రవి వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి**

**పరిటాల ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే దగ్గుపాటి**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఒకప్పుడు జిల్లాలో తెలుగుదేశం పార్టీ జెండా పట్టుకోవాలంటేనే భయపడేవారని.. అలాంటి సమయంలో పరిటాల రవి అందరిలో ధైర్యాన్ని నింపి పార్టీని ముందుకు నడిపించారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలో జరిగిన పరిటాల రవి 20వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, అనంతపురం నియోజకవర్గ నాయకులతో కలసి పరిటాల రవి ఘాట్ వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పరిటాల రవితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ పార్టీ కష్ట సమయంలో రవి ఎదురొడ్డి పోరాడిన తీరును ఎవరూ మర్చిపోలేరన్నారు. ఆ రోజు జిల్లాలో పార్టీ నిలబడిందంటే పరిటాల రవి వల్లనేనన్నారు. అసలు పరిటాల రవి ఒక వ్యక్తి కాదని.. ఆయన ఒక శక్తి అన్నారు. 20వ వర్ధంతి కాదు.. 100 వర్ధంతులైనా ఈ జనాభిమానం తగ్గదన్నారు. తనకు ఎంపీపీగా అవకాశం ఇచ్చి ప్రోత్సహించింది పరిటాల సునీత అని.. ఆ సహకారం తనను ఎమ్మెల్యే స్థాయి వరకు తీసుకెళ్లిందని దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, రాయల్ మురళి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం సుబ్రహ్మణ్యం, సింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, టీడీపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, బుక్కరాయ సముద్రం మాజీ జడ్పీటీసీ రామలింగ రెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మొహిద్దిన్, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, తెలుగు మహిళ మహిళా నాయకురాలు చరిత, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప మాజీ ఎంపిపి ఇస్మాయిల్, టిడిపి నాయకులు గోపాల్ గౌడ్, తాటి మధు, తదితరులు పాల్గొన్నారు.



## 41 డివిజన్లో పారిశుద్ధ్య పనులు చేయించిన జనసేన నగర కార్యదర్శి కుమ్మర మురళీకృష్ణ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీసి వరుణ్ ఆదేశాల మేరకు జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు సూచనల మేరకు నగర్ కార్యదర్శి కుమ్మర మురళీకృష్ణ ఆధ్వర్యంలో 41 డివిజన్లో పారిశుద్ధ పనులు చేశారు. పిచ్చి మొక్కలు కంప చెట్లు ఎక్కువగా ఉండడంతో పాములు ఇతరత్రా పురుగు బుట్ట ఇళ్లల్లోకి వస్తుండడంతో స్థానికులు విషయాన్ని కుమ్మర మురళీకృష్ణ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఆయన పిచ్చి మొక్కలను కంప చెట్లను తొలగించారు.



## వైసిపి టీయుఎస్ అధ్యక్షునిగా దాసరి శీను ఎన్నిక

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలమునకు చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు దాసరి శీనును రాయదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ టియుఎస్ విభాగం అధ్యక్షులుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు దాసరి శీను మాట్లాడుతూ ఎన్నుకున్నందుకు నా పైన నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. రాయదుర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డికి అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మరెంపల్లె మరెన్న, పాటిల్ బ్రహ్మానందరెడ్డి, దాసరి శీన, రచ్చు మద్రి నాగరాజు, మారేంపల్లె మహేష్ పాల్గొన్నారు.

## జీ తెలుగులో మరో సరికొత్త సీరియల్.. ఎన్నాళ్లో వేచిన హృదయం

**ఈ శనివారమే ప్రేక్షకుల ముందుకు ఆ సీరియల్**




**అనంతపురం, మేజర్ న్యూస్ :** జీ తెలుగు ఛానల్ ఆరంభం నుంచి ఆసక్తికరమైన అంశాలతో, ఆకట్టుకునే కాన్సెప్ట్లతో ఫిక్షన్, నాన్ ఫిక్షన్ షోలను అందిస్తూ తెలుగు ప్రేక్షకులకు వినోదం పంచుతోంది. ఊహించని మలుపులు, ఆసక్తికర కథనాలతో సాగే సీరియల్స్ తో ఆకట్టుకుంటోన్న జీ తెలుగు మరో కొత్త సీరియల్ తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆసక్తికరమైన కథ, కథనంతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ ఎన్నాళ్లో వేచిన హృదయం జనవరి 27న ప్రారంభం కానుంది. బాధ్యతలు, బంధాలే ప్రధానంగా సాగే అందమైన ప్రేమకథ గా ఎన్నాళ్లో వేచిన హృదయం సోమవారం నుంచి శనివారం వరకు మధ్యాహ్నం 2:30 గంటలకు, మీ జీ తెలుగులో ప్రసారం కాబోతున్నట్లు జీ తెలుగు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సరికొత్త సీరియల్ లో త్రిపుర (తన్వియ) అనే ఒక స్కూల్ టీచర్, వ్యాపారవేత్త అయిన బాలకృష్ణ(చందు గౌడ) మధ్య సాగే కథతో రూపొందుతోంది. కారు ప్రమాదంతో మానసిక వైకల్యానికి గురైన బాలకృష్ణ ఆరోగ్యం బాగుపడేందుకు అతణ్ని రామాపురం తీసుకొస్తారు. కుటుంబ బాధ్యతలతో సాగుతున్న త్రిపుర జీవితం బాలతో ఎలా ముడిపడుతుంది? బాల ఆరోగ్యం బాగుపడేందుకు త్రిపుర ఏం చేసింది? ఇద్దరి జీవితాల్లో వచ్చే సమస్యలేంటి? అనే విషయాలు తెలుసుకోవాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ని మిస్ కాకుండా చూసేయండనీ జీ తెలుగు ప్రేక్షకులను కోరుతోంది. రెట్టింపు వినోదం అందించడంలో భాగంగానే సరికొత్త సీరియల్స్తో నటీ నటీమణు లను పరిచయం చేస్తున్నారు. ఈ సీరియల్లో చందు గౌడ, తన్వియా ప్రధానా పాత్రలో నడుస్తుండగా ముంతాజ్,లక్ష్మణ్ ఉమ, కౌశల్, ప్రసాద్, కరాటే కల్యాణి, విశ్వ ఇతర పాత్రల్లో నటిస్తున్నారనీ తెలియజేశారు.

## నూతన ఎస్ఏఓకు శుభాకాంక్షలు తెలిపిన 1104 యూనియన్ నాయకులు

**అనంతపురం మేజర్ న్యూస్:** అనంతపురం విద్యుత్ శాఖ సీనియర్ గణంకాల అధికారిగా రవికుమార్ బాధ్యతలు తీసుకున్నారు. శుక్రవారం 1104 యూనియన్ నాయకులు ఎస్ ఏ ఓ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.





# మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలి

## – గవి సిద్దేశ్వర స్టీల్ ప్లాంట్ వద్ద సీపీఐ ధర్నా



రాయదుర్గం, మేజర్ న్యూస్: గత ఐదు నెలల క్రితం గవి సిద్దేశ్వర స్పాంజీరియన్ పరిశ్రమలో గుమ్మగట్ట మండలం భూప సముద్రం గ్రామానికి చెందిన బోయ నాగరాజు అనే సెక్యూరిటీ గార్డ్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఆయన కుటుంబానికి న్యాయం చేయాలని సీపీఐ నాయకులు శుక్రవారం రాయదుర్గం మండలం రాయంపల్లి గ్రామ పరిధిలో ఉన్న శ్రీ గవిసిద్దేశ్వర స్పాంజేరియన్ పరిశ్రమ ముందు ఉదయం నుండి మద్యాహ్నం వరకు బాధితులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కావలి కొట్రేష్ , సీపీఐ తాలూకా కార్యవర్గ సభ్యులు తిప్పేస్వామి మరియు పరిశ్రమ మేనేజర్ లు వాగ్వాదం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మీడియా తో మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి న్యాయం చేయాల్సిన పరిశ్రమ యాజమాన్యం కేవలం రూ. 30 వేలు ఇచ్చి చేతులు దులుపుకోవడం న్యాయమా? అని ప్రశ్నించారు. సెక్యూరిటీ గార్డ్ నాగరాజు విద్యుత్ షాక్ తో మృతి చెందితే . మీ కుటుంబానికి తగిన న్యాయం చేస్తామంటూ తెల్ల పేపర్ల లో సంతకాలు చేయించుకున్న యాజమాన్యం ఇంతవరకు ఎలాంటి సహాయం చేయకపోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఆ కుటుంబానికి రూ . 20 లక్షలు నష్ట పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. సెక్యూరిటీ గార్డ్ మృతి పై పోలీస్ , రెవెన్యూ , పొల్యూషన్ , మైనింగ్ అధికారులు ప్లాంట్ లో జరుగుతున్న నిజానిజాలు వెలికి తీయాలని కోరారు. ఈ సందర్భంగా యాజమాన్యం తో మాట్లాడాలని సీపీఐ నాయకులు మేనేజర్ ను అడుగగా...సారు బిజీగా ఉన్నారు.. మీరు మీ డిమాండ్లను అర్జీ రూపంలో రాసి ఇస్తే యాజమాన్యానికి పంపుతానని, వారి నిర్ణయాన్ని మూడు రోజుల లో మీకు తెలుపుతానని ప్లాంట్ మేనేజర్ చెప్పడం తో వారు అర్జీ ఇచ్చి, ధర్నా విరమించారు. మూడు రోజుల్లో బాధిత కుటుంబానికి న్యాయం చేయకపోతే ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మృతుడి కుమారుడు ప్రవీణ్ తో పాటు వారి కుటుంబ సభ్యులు , భారత జాతీయ మహిళా సమైక్య రాయదుర్గం తాలూకా ప్రధాన కార్యదర్శి పార్వతి , వ్యవసాయ కార్మిక సంఘం రాయదుర్గం తాలూకా అధ్యక్షుడు నాగరాజు, సిపిఐ మండల కార్యదర్శి దుర్గన్న, ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా కోశాధికారి అంజి, ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు కుమార్ , కోశాధికారి నవీన్, సీపీఐ మరియు ఏఐవైఎఫ్ నాయకులు చౌడప్ప, నాగయ్య , గంగాధర, శంకర్ ,చిన్న ,అభి ,విష్ణు , జస్సు తదితరులు పాల్గొన్నారు.




## బాలికా చదువు.. భవితకు వెలుగు

### – ఐసి డిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి

తనకల్లు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని కొక్కంటి జిల్లా పరిషత్ హై స్కూల్ లో శుక్ర వారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలికల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వై జర్ లక్ష్మీదేవి మాట్లా డుతూ బాలికల చదువు భవితకు వెలుగు నిస్తుందన్నా రు. నేటి సమాజంలో బాలికలు ఎదుర్కొం టున్న సమస్యల గురించి అవగాహన పెంచడంతోపాటు క్షీణిస్తున్న లింగ నిష్పత్తి పెంపొందిం చడం బాలికల సాధికారిక సాధించడం కోసం 2008లో మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ బాలికల దినోత్సవాన్ని అమలు చేసిందన్నారు. బాలికల అభ్యున్నతికి విద్య ఎంతో అవసరం. బేటి బచావో బేటి పడావో పథకములు, బాలికల హక్కులు, బాలికల రక్షణ కోసం ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కొక్కంటి ప్రాథమిక వైద్యాధికారులు డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి, డాక్టర్ ధర్మరాజు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు సుభహానుల్లా, ఉపాధ్యాయులు రమణారెడ్డి, బాబ్జాన్, రమేష్ నాయక్, గంగరాజు, అంజాద్, సూర్యనారాయణ రెడ్డి, రాజారెడ్డి, నాగమణి, నజీర్ అహ్మద్, శ్రీనివాసులు, పద్మావతి, శ్రీనివాసులు, అంగన్వాడి కార్యకర్తలు భాగ్య లక్ష్మి, జబిందాజ్, గంగ రత్న, వెంకటలక్ష్మి, శోభన, నిర్మల, శాంతమ్మ, వైద్య సూపర్వైజర్ సావిత్రమ్మ, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా లారీ యజమానుల సంఘం ప్రాంగణంలో వైద్య ఆరోగ్య శిబిరం




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :అనంతపురం జిల్లా లారీ యజమానుల సంఘం ప్రాంగణంలో నిర్వహించిన ఆరోగ్య వైద్య పరీక్ష శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ రవాణా అధికారి ( ఆర్టీవో) సురేష్ నాయుడు , మోటార్ వాహన పరిశీలకులు (ఎం విఐ) డి. శ్రీనివాసులు, లారీ యజమానుల సంఘం అధ్యక్షుడు నీలకంఠం నాయుడు , ఆంధ్రప్రదేశ్ లారీ యజమానుల సంఘం ఉపాధ్యక్షుడు అమరనాథ రెడ్డి , కార్యదర్శి రామలింగేశ్వర రెడ్డి , సవేరా హాస్పిటల్ డాక్టర్లు ముఖ్యంగా డా. సందీప్ (కార్డియాలజిస్టు), ఆప్తలమిక్ సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ శిబిరంలో 126 మంది డ్రైవర్లు, లారీ యజమానులకు హృదయ సంబంధిత వ్యాధుల పరీక్షలు, కంటి పరీక్షలు మరియు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడ్డాయి. సవేరా హాస్పిటల్ వైద్యులు అందించిన సేవలు కొనియాడారు. ఆరోగ్య పరీక్షల శిబిరం ద్వారా డ్రైవర్లు మరియు లారీ యజమానులు ఆరోగ్యంపై అవగాహన పొందడంతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానాల పట్ల ఆసక్తి కలిగించారు. కార్యక్రమం విజయవంతం చేయడంలో సహకరించిన లారీ యజమానుల సంఘ సభ్యులకు, సవేరా హాస్పిటల్ వైద్య బృందానికి, మరియు పాల్గొన్న వారందరికీ ప్రాంతీయ రవాణా అధికారి సురేష్ నాయుడు ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్టీసీ స్థలం పరిశీలన

పామిడి, మేజర్ న్యూస్ పట్టణంలోని నూతన ఆర్టీసీ బస్టాండ్ ఆవరణాన్ని, స్థలంను ఆర్టీసీ అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలోని భవనాలను తనిఖీ చేశారు. కొలతలు వేశారు. హద్దులు ఏర్పాటు చేశారు. ఆర్టీసీ స్థలం అన్యాక్రాంతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని వా రు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ గుత్తి ఇంచార్జ్ డిపో మేనేజర్ శంకర్, డీఈ సురేంద్రబాబు, ఏఈ వెంకటేశ్వర్లు, హెడ్ క్లర్క్ శ్రీపాద, ఎస్పీఐ వరప్రసాద్, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ అభివృద్ధికి కృషి చేస్తా..

### – ఎస్టీ సెల్ నగర అధ్యక్షులు గుజ్జల శివయ్య
### – మాజీ సీఎం, మాజీ ఎమ్మెల్యేలకు అభినందనలు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : మాజీ ఎమ్మెల్యే, అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, విభజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్‌లను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే స్వగృహంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుజ్జల శివయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా తనను అనంతపురం అర్బన్ నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిలకు గుజ్జల శివయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి వైసీపీ పార్టీలో ఉంటూ ఎస్టీ కుల సమస్యలపై అనేక కార్యక్రమాలు చేశానని, గతంలో కూడా అనంతపురం అర్బన్ నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులుగా పని చేశానన్నారు. అలాగే జిల్లాలో ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేశానని, వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలిపించుకునేందుకు పాటుపడుతానని తెలియజేశారు. తన మీద నమ్మకంతో ఈ పదవిని అప్పగించినందుకు.. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీని అభివృద్ధి చేస్తానని గుజ్జల శివయ్య తెలిపారు. దళిత వర్గాల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తానన్నారు. తనకు అవకాశం రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభుత్వాసుపత్రి అరుదైన ఆపరేషన్



పామిడి, మేజర్ న్యూస్ పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్సీ)లో శుక్రవారం ప్రభుత్వ వైద్యులు కమలాధర్ అరుదైన ఆపరేషన్ చేశారు. వివరాల్లోకి వెళితే... పట్టణంలోని తిరుమలేసు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండేవాడన్నారు. పరీక్షించిన వైద్యులు దెర్మాయిడ్ సిస్ట్ ఆపరేషన్ చేయాలని సూచిం చారు. వైద్యులు కమలాదర్ ఆధ్వర్యంలో శస్త్ర చికిత్స నిర్వహించి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సీహెచ్సీ వైద్యాధికారి శివ కార్తికేయరెడ్డి, కమిటీ సభ్యులు చిలకల రాజగోపాల్ మాట్లాడుతూ... ఆసుపత్రిలో అన్ని వసతులు ఉన్నాయన్నారు. అనుభవజ్ఞులైన వైద్యుల ద్వారా మెరుగైన వైద్య సేవలందిస్తున్నామన్నారు. ఎన్నో శస్త్ర చికిత్సలను ఇక్కడే విజయవంతంగా చేస్తున్నామన్నారు. ప్రజలు ప్రభుత్వాసు పత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తనకు ఉచితంగా శస్త్ర చికిత్స చేసినందుకు పేషెంటు తిరుమలేసు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రాఘవేంద్ర, హెడ్ నర్సు శివకుమారి, ఓటీ అసిస్టెంట్ అంజనప్ప, కమిటీ సభ్యురాలు పూజారి లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## పరిటాల రవీంద్ర ఘాటు వద్ద నివాలర్పించిన దండు శ్రీనివాసులు

శింగనమల,మేజర్ న్యూస్ :పేద,బడుగు,బలహీన వర్గాల ఆశజ్యోతి కీర్తిశేషులు మాజీమంత్రి పరిటాల రవీంద్ర అని రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు తెలియజేశారు.పరిటాల రవి 20వ వర్ధంతి సందర్భంగా వెంకటాపురంలో పరిటాల రవీంద్ర ఘాట్ ను సందర్శించి పులమాలను వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా దండు శ్రీనివాసులు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో పేదలకు సమూహిక వివాహాలు,సేవా కార్యక్రమాలు రాజకీయంలో పేద ప్రజల అభివృద్ధినే ధ్యేయంగా ఆయన పనిచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దాసరి గంగాధర్ ,మాజీ ఎంపీటీసీ కుల్లాయప్ప,అనంతపురం పార్లమెంట్ బీసీ సెల్ అధికార ప్రతినిధి బండి పరుశురాం,చిన్న అంజినేయులు, బిసిసెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి,యూనిట్ ఇంఛార్జ్ దండు ప్రకాష్,రంగస్వామి, మునీంద్ర, నల్లప్ప,శీనా నాయక్, నరసింహ నాయక్, సోము తదితరులు పాల్గొన్నారు.





## బీసీ సెల్ అధ్యక్షుడికి ఘన సన్మానం

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : ఇటీవలే వైసీపీ రాయదుర్గం బీసీ సెల్ అధ్యక్షుడిగా, హీరేహాళ్ కు చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు తొండా వెంకటేశులు ఎన్నికైన విషయం విధితమే. ఈ నేపథ్యంలో స్థానిక వైకాపా నాయకులు కృష్ణమూర్తి ( కాంతారావు), ఎర్రి స్వామి, మారేష్, మహేష్ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి తొండ వెంకటేష్ కు పూలమాలతో శాలువాతో ఘనంగా సత్కరించారు.

## తాగునీటి ప్లాంట్ ప్రారంభం



మడకశిర, మేజర్ న్యూస్ :మండల పరిధిలో ని గౌడనహళ్లి గ్రామంలో శుక్రవారం తాగునీటి ప్లాంటును తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి , మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, జిల్లా కురుబ అధ్యక్షులు గోవిందప్ప, సుబ్బారెడ్డి, నరసింహప్ప, తిమ్మప్ప,సోమశేఖర్, ఈరమళె గౌడ్ కిష్టప్ప నాగప్ప చిన్న నరసింహప్ప, హనుమంతు సత్యనారాయణ, నాగరాజు,నాయకులు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి పరిటాల రవీంద్రకు నివాళి



తాడిమర్రి ,మేజర్ న్యూస్ బీ తాడిమర్రి మండల కేంద్రంలో మండల కన్వీనర్ కూచి రాము ఆధ్వర్యంలో పరాటాల రవీంద్ర 20వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కూచి రాము మొదట పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమాలవేసి టెంకాయ కొట్టి నివాళులు అర్పించారు అనంతరం వారు పరిటాల రవీంద్ర గురించి ఆయన చేసిన సేవలు ఆయన యొక్క నిబద్ధత ఆయనకు ప్రజల్లో ఉన్న విశ్వాసం పేద ప్రజల గుండెల్లో కొలువై ఉన్న దేవుడని పేద ప్రజల ఆశాజ్యోతి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల సర్పంచ్ అధ్యక్షులు నిడిగల్లు భూషణ వేంపల్లి పక్క వీరారెడ్డి ఎస్సీ ఎస్టీ సెల్ ప్రతినిధి పకీరు గల గణేష్ వై భాస్కర్ గౌడ్ కాకర్ల చంద్రశేఖర్ రవీంద్రారెడ్డి దాసరి నాగేంద్ర కుల్లాయి రెడ్డి పాల్గొన్నారు

## బిజెపి జిల్లా అధ్యక్షుడిని కలిసిన పోతుల గంగాధర్ యాదవ్



తాడిపత్రి మేజర్ న్యూస్ :అనంతపురం జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన కొనకొండ్ల రాజేష్ ని శుక్రవారం బిజెపి జిల్లా గ్రంథాలయ కన్వీనర్ పోతుల గంగాధర్ యాదవ్ జిల్లా కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి వాల్మీకి రామాయణం బహుకరించినట్లు ఆయన తెలిపారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేసి మీ యొక్క అధ్యక్షతన అనంతపురం జిల్లాలో భారతీయ జనతా పార్టీ మరింత బలపడేలా చేయాలని కోరినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో బిజెపి చేనేత విభాగం కన్వీనర్ పరిస నారాయణస్వామి , చేనేత భాగం తాడిపత్రి మండల కన్వీనర్ ప్రసాద్ పాల్గొన్నారు.





# నిత్యావసర వస్తువుల అక్రమ నిల్వలు, రవాణా చేస్తే కఠిన చర్యలు

### – జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

అనంతపురము మేజర్ న్యూస్: నిత్యవసర వస్తువుల అక్రమ నిల్వలు రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నందు జిల్లాస్థాయి సివిల్ సప్లై జాయింట్ కమిటీ మీటింగును జాయింట్ కలెక్టర్, డీఎస్ఓ, ఆర్డీవోలు, డి ఎం సి ఎస్ , విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ఒక మంచి ఉద్దేశంతో నిత్యవసర వస్తువులు సరుకులను సరఫరా చేస్తుందో వాటిని లబ్ధిదారులకు మాత్రమే చెందే విధంగా చూడాలని అక్రమ నిల్వలు అక్రమ రవాణా జరగకుండా సివిల్ సప్లై, పోలీసు, విజిలెన్స్, కమర్షియల్ టాక్స్, తహసిల్దార్ వీరి ఆధ్వర్యంలో ఒక టీం ఏర్పాటు చేసి నిత్యవసర వస్తువులు ఇలాంటి పరిస్థితుల్లో అక్రమ నిల్వలు, అక్రమ రవాణా జరగకుండా చూడాలని, అన్నారు. అలాగే జిల్లాలోని గోడౌన్లో, ఎల్.పి.జి, సి ఎన్ జి, పెట్రోల్ బంకులు తదితర నిత్యవసర సరుకులు నిలువచేసిన ప్రదేశాలలో తరచుగా తనిఖీలు నిర్వహిస్తుండాలని , ఏదైనా తేడా జరిగితే నిత్యావసరాల చట్టం క్రింద వారిపై క్రిమినల్సు కేసులు నమోదు చేసి వారిపై ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారము చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ప్రతి నెల ఈ కమిటీ లోని వారు తనిఖీలు నిర్వహించిన నివేదికలను ప్రతి నెల నాల్గవ శుక్రవారం దీనిపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆర్డిఓలు, తాసిల్దారులు, డిప్యూటీ తాసిల్దారులు లక్ష్యాల మేరకు చౌక ధరల దుకాణం, మండల స్టాక్ పాయింట్లను తనిఖీలు చే సి వాటి నివేదికలు కూడా తదుపరి నిర్వహించే సమీక్షా సమావేశంలో సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆర్డీఓలు కేశవ నాయుడు, వసంత బాబు, ఎబివిఎస్బి శ్రీనివాస్, రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి ప్రసాద్, జాయింట్ కమిషనర్ కమర్షియల్ టాక్స్ శేషాద్రి, డీఎస్ఓ రమేష్ రెడ్డి, ఏఎస్ఓ జగన్మోహన్ , తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు శేఖర్‌కు శుభాకాంక్షలు



తాడిమర్రి ,మేజర్ న్యూస్ బీ సత్యసాయి జిల్లా బిజెపి నూతన జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ కు శుభాకాంక్షలు పరంపర కొనసాగుతోంది. శుక్రవారం తాడిమర్రి మండలం నుంచి బిజెపి కార్యకర్తలు ఆయన కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రెండవసారి కూడా ఆయన పైనమ్మకం ఉంచి అధిష్టానం జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడంపై అభిమానుల్లో సంతోషం వ్యక్తమవుతోంది. శుక్రవారం తాడి మర్రి మండలం నుంచి పలువురు బిజెపి నాయకులు.బీజేవైఎం అధ్యక్షులు కొంకా నాగార్జున, మరువపల్లి వన్నూర్ రెడ్డి, అరవేటి ఆనంద్, బిల్లే చంద్రమోహన్, నార్సింపల్లి నారాయణస్వామి, ప్రసాద్, రమేష్,తేజ ప్రతాప్, వడ్డే రామాంజి, నారయ్య, నరేష్, వెంకటక్రిష్టయ్య తదితర బీజేపీ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



పాఠశాల విద్యాశాఖ జేడీ సర్వీసెస్ సుబ్బారావు కి శుభాకాంక్షలు తెలుపుతున్న ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా శాఖ. చిత్రంలో ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సిరాజుద్దీన్.

–అనంతపురం విద్య మేజర్ న్యూస్

## పట్టణంలో పలుచోట్ల విద్యుత్ అంతరాయం

హిందూపురం మేజర్ న్యూస్:– పట్టణం లోని డి.ఆర్.కాలనీ,డి.బి. కాలనీ,లక్ష్మీపురం, శ్రీకంఠపురం, మోడల్ కాలనీ, నానెప్ప నగర్ లలో పులమతి రోడ్ 11 కె.వి లైన్ నందు మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా శనివారం ఉదయం 09:00 గంటల నుండి 02:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని కావున వినియోగ దారులు సహకరించాలని విద్యుత్ శాఖ వారు ఓ ప్రకటన విడుదల చేశారు.

## వివాహానికి హాజరైన ఎమ్మెల్యే జేసీ



తాడిపత్రి మేజర్ న్యూస్:యాడికి పట్టణంలోని షాది ఖానా కళ్యాణ మండపం నందు జరిగిన వివాహానికి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి శుక్రవారం హాజరయ్యారు. అనంతరం వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, జెసి అభిమానులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వెటర్నరీ వైద్యుడికి గాయాలు



అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ : నగర శివారులోని అక్కంపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పాపంపేటకు చెందిన వెటర్నరీ వైద్యుడు గోపాల్ కు తీవ్ర గాయాలయ్యాయి. పాపం పేటకు చెందిన వెటర్నరీ వైద్యుడు అక్కంపల్లిలో పశువులను పరీక్షించి తిరిగి పాపంపేటకు వస్తున్న నేపథ్యంలో ఆవు దూడ అడ్డు రావడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తాపడడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. తీవ్రంగా గాయపడిన అతనిని స్థానికులు అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలో జాతీయ బాలికల దినోత్సవంను తరిమెల పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ ,డాక్టర్ తేజస్విని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.జిల్లా వైద్య అధికారుల ఆదేశాల మేరకు బాలికలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.శింగనమల మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలలో తరిమెల జెడ్పీహెచ్ఎస్ స్కూల్ లోను వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ బాలికలకు ఆరోగ్యం,శుభ్రత, భద్రత, బాల్య వివాహాలు అరికట్టుట అందరి బాధ్యతని తెలియజేశారు.చిన్న వయసులో వివాహం చేసుకోవడం వల్ల వచ్చే కష్టాలు, నష్టాలు విద్య యొక్క ప్రాముఖ్యత, కౌమార దశలో వచ్చు ఆరోగ్య సమస్యలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. పోషకాహారం యొక్క ప్రాముఖ్యత గురించి, బాలికలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగమ్మ,అంగన్వాడీ సిబ్బంది,కెజిబివి సిబ్బంది,ఆరోగ్య కార్యకర్తలు మమత,తిరుపాలమ్మ, శైలజ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ : నగరం లోని ఆదర్శనగర్ లో శు క్రవారం ఉదయం గుర్తుతెలియని వాహనం వేగంగా ఢీకొన్న సం ఘటనలో నగరంలోని సాయి నగర్ కు చెందిన నారాయణస్వామి అనే వ్యక్తికి తీవ్ర గాయా లయ్యాయి. గుర్తుతెలియని వాహనం వేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో గమనించిన స్థానికులు అతనిని ఆటో సహాయంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తర లించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నేటి నుంచి బాబా షర్ఫుద్దీన్ ఔలియా ఉరుసు

### - తలుపులలో మూడురోజులు ఉరుసు

తలుపుల, మేజర్ న్యూస్: బాబా షర్ఫుద్దీన్ ఉరుసు ఉత్సవం హిందూ, ముస్లింలు ఐక్యంగా కలిసిమెలిసి జరుపుకునే బాబా షర్ఫుద్దీన్ ఉరుసు ఉత్సవం మూడు రోజులపాటు తలుపుల లోని కుమ్మర పేటలో జరగనుంది. శనివారం నుండి సోమవారం వరకు ఉత్సవాలు కొనసాగుతాయి. రాత్రి స్థానిక ఆర్యవైశ్య కులానికి చెందిన మొగలి అప్పన్న శెట్టి కుమారుడు అశోక్ కుటుంబం నుంచి గంధం తీసుకురావ డంతో ఉరుసు ఉత్స వాలు ప్రారంభమవు తాయి. చాందిని బండ్లు ఫకీర్ల జల్సాల తో ఊరేగింపుగా బాబా షర్ఫుద్దీన్ దర్గా వద్దకు గంధం తీసుకొస్తారు. అలాగే ఆనవాయితీగా శనివారం రోజు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న నూతన కాలువ గ్రామం నుండి ఉరుసు గంధం తీసుకుని రావ డం విశేషంగా చెప్పుకోవచ్చు. ఈ రెండు రోజులపాటు ఖవాలీ కార్యక్రమాలు ఉంటాయి.అలాగే 3 వ రోజైన సోమవారం హరికథ కాలక్షేపం నిర్వహిస్తారు.ఈ విధంగా మొదటి నుండి ఉరుసు ఉత్సవాలు హిందూ, ముస్లింలు కలిసి మెలిసి జరుపుకోవడం ఈ ప్రాంత విశేషం హిందూ,ముస్లిం చందాలు వేసుకొని ఉరుసు ఉత్సవాలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుంది.ఇప్పటికే తలుపుల లో ఉరుసు జరిగే ప్రాంతమంతా తీపి తినుబండా రాలను రంగుల రాట్నం జాయింట్ వీలర్ లు తదితర హంగామా మొదలే చెక్కర్లు కొడుతున్నా యి. స్థానిక ఎస్సై నరసింహుడు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛ నీయ ఘటనలు జరగకుండా పర్యవేక్షిస్తున్నారు.



# తాడిమర్రిలో జాతీయ బాలికల దినోత్సవం

తాడిమర్రి మేజర్ న్యూస్ : తాడిమర్రి మండల కేంద్రంలో హై స్కూల్ నందు ఐసిడిస్ సూపర్వైజర్ లలితమ్మ జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలకు సరైన విద్య అందించడం ద్వారానే మహిళల పురోభివృద్ధి సాధ్యమవుతుంది. బాలికల విద్యా ప్రమాణాలు ఎక్కడైతే పెరుగుతాయో ఆయా సమాజాలలో మహిళల హోదా, గౌరవం మెరుగుపడుతుంది. అయితే మన దేశంలో గర్భస్థ శిశువు నుంచే బాలికలకు కష్టాలు ప్రారంభమౌతున్నాయి. ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారు. పిండ దశలోనే వారిని చిదిమేస్తున్నారు. చదువుకోవాలన్నా, ఉద్యోగాలు చేయాలన్నా అడుగడుగునా అనేక అడ్డంకులు ఎదురవుతున్నాయి. వరకట్నం పేరుతో గృహ హింసలకు గురిచేస్తూ, హత్యలు సైతం చేస్తున్నారు. పురాణ, ఇతిహాసాలు, వేదాల నుండే 'న స్త్రీ స్వాతంత్ర్య మర్హతి' అని సామాజిక కట్టుబాట్లు పెట్టి స్త్రీని వంటింటికి, పడకింటికే పరిమితం చేశారు. వారి ఎదుగుదలకి అడుగడుగునా ఆటంకాలుగా నిలిచారు. భారతీయ సమాజంలో వేళ్లూనికొని వున్న పురుషస్వామ్య సంస్కృతి మహిళల అణచివేతకు కారణం అవుతోంది. వీటన్నింటికి విద్య లేకపోవడం కీలక కారణం. బాలికలకు విద్య, వైద్య, పోషకాహారం, న్యాయం, సంరక్షణ వంటి కనీస హక్కులు అందడం లేదు. కనీసం వాటి గురించి అవగాహనే వుండడం లేదు. బాల్య వివాహాలు,



బాలికలపై అమానుషంగా లైంగిక దాడులు దేశ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయి. దేశంలో ఇప్పటికీ పేద కుటుంబాల్లో సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనంతో తల్లిదండ్రుల వలసలు జరుగుతున్నాయి. దీంతో ఇంటిపని కారణంగా బాలికలు బడి మానేస్తున్నారు. ఇప్పటికీ ఆడపిల్ల చదువులకు పెట్టుబడి పెట్టడం అనవసరమైన ఖర్చు అనే వివక్షాపూరిత ధోరణి ఉంటోంది. ఈ ధోరణే వారి చదువుకు, ఎదుగుదలకు ఆటంకంగా మారింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఆడపిల్ల చదువు అంతంతమాత్రంగానే ఉంది. అన్నారు. మహిళ పోలీస్ కానిస్టేబుల్ జ్యోతిర్మయి అంగన్వాడి కార్యకర్తలు సచివాలయ సిబ్బంది మీనా తదితరులు పాల్గొన్నారు.

# పెడబల్లి గ్రామ పొలాలలో సోలార్ హబ్ అన్యాక్రాంతం కాకుండా చూడాలి

### - కోర్టు ఉత్తర్వు లను ధిక్కరించి 22పనులు చేస్తున్న శిరిడి సాయి ప్రైవేట్ లిమిటెడ్ పై చర్యలు తీసుకోండి

### - సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్



**కదిరి, మేజర్ న్యూస్ :** నంబులపూలకుంట మండలంలోని పెడ బల్లి గ్రామ పొలాలలో సోలార్ హబ్ అన్యా క్రాంతం చేస్తూ కోర్టు ఉత్తర్వులను ధిక్క రించి 22 పనులు చేస్తున్న శిరిడి సాయి ప్రైవేట్ లిమిటెడ్ పై చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ తెలిపారు. సీపీఐ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పెడబల్లి కొత్తపల్లి గ్రామ పొలంలో సర్వేనెంబర్ 641-1 లో 1ఎకరా 50సెంట్లు, 633-3 లో 1ఎకరా 35 సెంట్లు, 632 -2లో 12సెంట్లు, 633-2లో సెంట్లు, నాలుగింట ఒకభాగం పెడబల్లి గ్రామానికి చెందిన మంజుల,గుర్రప్ప పెద్ద కుమారుడు మంజుల వెంకటరమణ కు రావల్సిఉందన్నారు. ఈ సర్వే నెంబర్లపై ఇప్పటికే మంజుల వెంకటరమణ కదిరి జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు వెల్లారన్నారు. కదిరి జూనియర్ సివిల్ జడ్జికోర్టు నుండి మంజుల వెంకటర మణకు నాలుగింట ఒక బాగం రావాలని ఫైనల్ డిక్రీ తో పాటు, ఇంజక్షన్ ఆర్డర్ వచ్చిందని ఇదే విషయంపై అప్పటికే భూమిని అక్రమంగా కొనుగోలు చేసిన శిరిడి సాయి కంపెనీకి కదిరి జూనియర్ సివిల్ జడ్జ్ నుండి నోటీసు కూడా వెళ్లడం గమనార్హమన్నారు.శిరిడి సాయి కంపెనీకి చెందిన డైరెక్టర్ రవి రవికుమార్, మంజుల వెంకటరమణతో శిరిడి సాయి కంపెనీకి భూమి అమ్మిన మంజుల రామకృష్ణ వద్ద నష్ట పరిహారాన్ని చెల్లించేంత వరకు మంజుల వెంకట రమణ భూమిలో సోలార్ హబ్ లో పనులు చేయమని నోటీసులు వెనక్కి తీసుకోవాలని చెప్పారని, అందుకు మంజుల వెంకట రమణ ఒప్పు కోకపోవడంతో అక్రమంగా పనులు జరుపడం ఎంత వరకు సమంజసం మన్నారు. బాధితుడు వెంకటరమణ సోలార్ హబ్ పనులు జరుగు తున్న ప్రదేశంలో భార్య ప్రమీలతో పురు గుల మందు తాగి ఆత్మహత్యకు పాల్ప డతానని హెచ్చరించాడు. తన పొలంలో పనులు ఆపకపోతే పొలంలోనే బాధితుడు, వెంకటరమణ అతని భార్య ప్రమీల, ఆత్మ హత్య చేసుకుంటామని చెప్పడం జరిగిందని ఇకనైనా సంబంధిత అధికారులు సోలార్ హబ్ కబ్జాదారుల నుండి తనకు న్యాయం చేయాలని లేని పక్షంలో బాధితులకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని సిపిఐ వేమయ్య యాదవ్ తెలిపారు. రైతు మంజుల వెంకటరమణకు న్యాయం జరగని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వేమయ్య యాదవ్ హెచ్చరించారు.

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నారాయణ విద్యా సంస్థలను సీజ్ చేయాలి

### - పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె భాస్కర్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఫీజులు, చదువుల పేరుతో విద్యార్థులను వేధింపులు, మానసిక క్షోభకు గురిచేస్తూ వారి ఆత్మహత్యలకు కారణమవుతున్న నారాయణ విద్యా సంస్థలను సీజ్ చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెభాస్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని రామయ్య కాలనీలోని ఓపిడిఆర్ రామకృష్ణ భవనంలో జరిగిన పీడీఎస్‌యూ జిల్లా నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథి పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే భాస్కర్ ,జిల్లా అధ్యక్షులు ఉమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఫీజుల వేధింపుల తాళలేక ఈనెల 23న నగర శివారులోని నారాయణ కళాశాలతో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి మూడవ అంతస్తు భవనం నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నారని, ఈ విద్యార్థి మృతికి కారణం నారాయణ కళాశాల యాజమాన్యమేనని, రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది నారాయణ విద్యా సంస్థల్లో విద్యార్థులు చనిపోతున్నారని, చాలా బాధాకరమైన విషయమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఆత్మహత్యలపై సీరియస్‌గా తీసుకుని నారాయణ విద్యా సంస్థల గుర్తింపు రద్దు చేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలకు శ్రీకారం చూడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు పి ప్రసాద్ ,జిల్లా కోశాధికారి బండారు శంకర్ ,జిల్లా కమిటీ సభ్యులు ఉదయ్ శ్రీహరి పాల్గొన్నారు.



## బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాగూర్ జయంతి వేడుకలు

కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని కోనేరు దగ్గర ఇటుకలు బట్టి నందు బీహార్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కర్పూరి ఠాగూర్ 101 జయంతి మహో త్సవం పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం మరియు సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పలువురు మాట్లాడు తూ కర్పూరి ఠాగూర్ దేశంలో మొట్ట మొదటిగా మద్య పాన నిషేధం బిసి వెనకబడిన కులాలకి విద్య ఉద్యోగ రాజ కీయ రిజర్వేషన్లు విద్యార్థులకు కాలర్ షిప్ అనేక సంస్క రణలు తీసుకొచ్చి నటువంటి మహోన్నతమైనటువంటి వ్యక్తి. ఈ మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వం జననాయక్ కర్పూరి ఠాగూర్ గారికి భారతరత్న ఇచ్చి గౌరవించడం జరిగిందని, కర్పూరి ఠాగూర్ ని కూడా గౌరవించాలని డిమాండ్ చేశారు. సామాన్య జీవితం గడిపినటువంటి మహోన్నతమైనటువంటి వ్యక్తి అని, మద్యపాన నిషేధం మన రాష్ట్రంలో స్వర్గీయ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూ రి తారకరామారావు రాష్ట్రంలో కూడా గతంలో మద్యపాన నిషేధం చేసినటువంటి పరిస్థితి మరి ఈనని ఈయన చేసినటు వంటి సంస్కారులని పూర్తిదాయకంగా భావితరాలు ముఖ్యం గా బీసీలు వెనకబడి నటువంటి కుల సంఘీయులు గుర్తించుకోవాలని కదిరిలో ఈయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అందరూ సహకరించాలని అలాగే ఎన్నో రోజులు ఉంటున్న కదిరి పట్టణ నాయి బ్రాహ్మణ కుల సంఘీయుల కమ్యూనిటీ భావన నిర్మాణానికి అందరూ సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు తలుపుల రమణ, కె.ఆర్ హరిప్రసాద్, బాపనపల్లి శ్రీరాములు, రోడ్డారపు నాగరాజు, ఇండ్లూరి కృష్ణ, చారుపల్లి శివకుమార్, కలముల ముని కుమార్, కేబి లోకేష్, మ్యాట్రిక్ కృష్ణ, అనిమల ప్రసాద్, సింగవరపు శ్రీనివాసులు, ఇనగ లూరు జై కృష్ణ జయకృష్ణ, కాలేజ్ సర్కిల్ ఈశ్వర, గుడ్ లుక్ రమణ , రమేష్, గాండ్లపెంట జగన్, లక్ష్మీనారాయణ, కందుకూరి నరేష్, తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నిబంధనల ఉల్లంఘనపై చర్యలు

**– గడచిన 24 గంటల్లో ఉల్లంఘనలపై 596 ఎం.వి కేసుల నమోదు**

**– ఓపెన్ డ్రింకింగ్ పై 45 కేసులు, డ్రంకన్ డ్రైవ్ కింద 15 కేసుల నమోదు**

**– జిల్లా ఎస్పీ పి.జగదీష్**



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లాలో రోడ్డు భద్రతా నిబంధన ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు తీసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా... ఆటోలు, ద్విచక్ర వాహనాలు, కార్లు... ఇలా ప్రతీ వాహనాన్ని చెక్ చేశారు. గడచిన 24 గంటల్లో ఉల్లంఘనలపై 596 ఎం.వి కేసుల నమోదు చేసి రూ. 1,23,765/- ఫైన్లు వేశారు. ఓపెన్ డ్రింకింగ్ కేసులు 45, డ్రంకన్ డ్రైవ్ కేసులు 15 ... ఏటిఎంల భద్రతలో భాగంగా 189 ఏటిఎం సెంటర్స్ ను తనిఖీ చేశారు. జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంటే డయల్ - 100/112 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## పుట్టపర్తిలో ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

పుట్టపర్తి రూరల్ తేజ న్యూస్ : పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో బాలిక దినోత్సవం , అంతర్జాతీయ విద్యా దినోత్సవాన్ని సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యనుములపల్లి పరిధిలోని ప్రాథమిక పాటశాల జగరాజుపల్లి కస్తూరిబా పాటశాల లో వైద్యాధికారులు జ్యోత్స్న భవ్య ల అద్వర్యములో విధ్యార్థినులకు "ప్రతి ఆడపిల్ల ధైర్యం, వివేకం,దయ గుణాలు కలిగి ఉండాలని బాలికలందరికీ జాతీయ బాలికా శిశు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పుట్టింటికి ఆడబిడ్డ ప్రాణదీపం, మెట్టినింటికి మణిదీపం అనితెలియ పరచుచు ఆడపిల్లను పుట్టనిద్దం, వారికి భద్రత కల్పించి వారు స్వేచ్ఛ జీవితం అందించాలని ,ఆడబిడ్డ తల్లిదండ్రులకు భారం కాదని ఆడబిడ్డ అంటే దేవుడు ఇచ్చిన వరం మని, వారిని కాపాడుకొని సంతోషంగా ఉంచాలని, ఆరోగ్యవంతమైన జీవితం, విధ్య అందించిన వారు సుఖ సంతోషాలతో ఆనందముగా జీవిస్తారని తెలియపరచి "ఆమె కలలను సాకారం చేద్దామని" 21 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహం చేయాలని, అప్పుడే వారు శారీరకముగా మానసికముగా ద్రుడముగా ఉంటారని, పుట్టినింటికి మంచిపేరు తేవడమే కాక భావితరాలవారిని చక్కగా తీర్చిదిద్దగలరని తెలియపరిచారు ,బేటీ బచావో బేటీ పడావో అని తెలియజేశారు. వ్యక్తి గత శుభ్రత, పరిసరాలు శుభ్రత పాటించి, పౌష్టికాహారం తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని డ్రైడే ఫ్రైడే పాటించి జ్వరాల బారిన పడకుండ ఉండాలని అవగాహన కల్పించారు .ఈకార్యక్రమంలో సామజిక ఆరోగ్య అధికారి నగేష్, , కస్తూరిబా పాఠశాల ఎస్ఓ నాగ సుప్రజ ఉపాధ్యాయులు బసుర్ బీ. ఎం ఎల్ హెచ్ పి అపర్ణ, ఆరోగ్య కార్యకర్తలు వీరచిన్నమ్మ, ప్రమీల, జయమ్మ ఆశా కార్యకర్తలు మంజుల, జ్యోతి పాల్గొన్నారు.



## మాజీ నక్సల్స్ స్థలాలను వారికే అప్పగించాలి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఆక్రమణకు గురి అయిన మాజీ మావోయిస్టుల స్థలాలను అర్హులకే కేటాయించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న జిల్లా కోశాధికారి వెంకటేష్ పేర్కొన్నారు. మాజీ మావోయిస్టు రాజారాం ఆధ్వర్యంలో పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణను శుక్రవారం కలసి విషయాన్ని విన్నవించారు. గత 12 సంవత్సరాల క్రితం ధరణి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 128 మంది మాజీ నక్సల్స్ కు పునరావసం కల్పించేందుకుగాను నాలుగు ఎకరాల 30 సెంట్లు స్థలాన్ని , ఏడున్నర లక్షల రూపాయలకు కొనుగోలు చేసి 128 మంది సభ్యులకు స్థలాలను కేటాయించామని అందులో సంస్థకు సంబంధం లేని ఒక వ్యక్తి గత ధరణి సొసైటీ లో సభ్యత్వం లేని వారికి స్థలాలను కేటాయించి, కొన్ని సైట్లను అమ్ముకున్నారని ఆర్డీవో దృష్టికి తీసుకువెళ్లారు. ఇందుకు స్పందించిన ఆర్డిఓ అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్న కాలనీలో పనులను ఆపేయమని ఆదేశాలు జారీ చేస్తామని ఈనెల 26వ తేదీ వరకు ఇద్దరు కానిస్టేబుళ్లను అక్కడ ఉంచి కాలనీలో ఎలాంటి నిర్మాణాలు జరగకుండా చూస్తామని అనంతరం మాజీ నక్సల్స్ కు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాజీ మావోయిస్టు రాజారాం, ధరణి కమిటీ సభ్యులతో కలిసి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద గల కాలనీలో నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొంతమంది నాయకులు తమ స్వలాభాల కోసం ధరణి అసోసియేషన్ స్థలంలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టి, స్థలాలు అమ్ముకోవడం చేస్తున్నారని, పునరావాసం కోసం మాజీ మావోలకు కేటాయించిన స్థలాలపై రాజకీయాలు చేస్తున్నారని, కోర్టు రెవెన్యూ అధికారులందరూ ఈ స్థలాలు ధరణి వెల్ఫేర్ సొసైటీ కే దక్కాలని రికార్డులు చెబుతున్న దౌర్జన్యంగా వారికి దక్కకుండా చేస్తున్నారని వారు వాపోయారు. ఈ పోరాటంలో సిపిఎం పార్టీ మాజీ మావోలకు అండగా ఉంటుందని వారి స్థలాలు వారికి లభించేంతవరకు పోరాటం చేస్తుందని పెద్దన్న హామీ ఇచ్చారు. గత మూడు నెలల క్రితమే ధరణి వెల్ఫేర్ సొసైటీకి చెందినదిగా కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని దాని ప్రకారం ఆ స్థలాలను ఆక్రమించి ఇంటి నిర్మాణాలు చేపట్టేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాజీ మావోయిస్టులు రాజారామ్, బాలు ,అమగొండపాలెం, శ్రీనివాసులు, బాలరాజు, రామచంద్ర, సరస్వతి, పుష్పావతి, శాంతి బాయి, తదితరులు పాల్గొన్నారు.

### ఇటుకలపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి-42పై ఉన్న

## బ్లాక్ స్పాట్ ప్రాంతాలలో కాషన్స్ బోర్డులు ఏర్పాటు

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో లిజాతీయ రహదారి మాసోత్సవాలు-2025 లో భాగంగా ఈరోజు ఇటుకలపల్లి పోలీసులు జాతీయ రహదారి- 42 పై ఉన్న బ్లాక్ స్పాట్ ప్రాంతాలలో ఉన్న స్పీడ్ బ్రేకర్లు , యాక్సిడెంట్స్ ప్రోన్ ఏరియాలని సూచించే కాషన్స్ బోర్డులను నూతనంగా ఏర్పాటు చేశారు. ఇటుకలపల్లి ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు జాతీయ రహదారి-42 పై క్రిష్ణంరెడ్డిపల్లి, ఇటుకలపల్లి, ఆకుతోటపల్లి, శిల్పా లేపాక్షి నగర్ సర్కిళ్ల వద్ద ఈ కాషన్స్ బోర్డులను నాటించారు.




వాహన చోదకులను అప్రమత్తం చేయడం తద్వారా రోడ్డు యాక్సిడెంట్లు జరుగకుండా కట్టడి చేయడానికీ ఈ కాషన్స్ బోర్డులు చాలా ఉపయోగపడతాయని ఎస్సై తెలిపారు.

### శ్రీ కృష్ణదేవరాయ ఉద్యాన కళాశాలలో

## ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం పట్టణంలో వున్న శ్రీ కృష్ణదేవరాయ ఉద్యాన కళాశాల లో జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎన్. నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బోధన సిబ్బంది మాట్లాడుతూ.. జాతీయ బాలికల దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 24వ తేదీన జరుపుకుంటారు. దీని ముఖ్యమైన ఉద్దేశం సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై ఈ బాలికా దినోత్సవం రోజున అవగాహన కల్పించుకోవడం కోసం విద్యార్థిని విద్యార్థులకు ఈ కార్యక్రమం కళాశాలలో ఏర్పాటు చేశారు. జాతీయ బాలికల దినోత్సవము గురించి చెప్పాలంటే ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్నచూపు చూస్తున్నారు. అంతేకాకుండా కడుపులో బిడ్డ ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారు. పుట్టిన తరువాత అనేక ఆంక్షలు విధిస్తున్నారు. వాటిని నిర్మూలించి ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టి సాధించే దిశగా భారత ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్మెంట్ మిషన్' పేరుతో ఒక కార్యక్రమం రూపొందించింది. అందులో



భాగంగా 2008లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంతో జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రారంభించడం జరిగింది.సమాజంలో బాలికలు ఎదుర్కొన్న సమస్యలు గురించి ప్రజలలో అవగాహన పెంచడానికి, బాలిక శిశువు గురించి అసమానత్వం విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, గౌరవం, బాల్య వివాహంల గురించి అవగాహన రావడానికి ఇలాంటి కార్యక్రమాలు ప్రతి యేటా కళాశాలలో నిర్వాహించడం జరుగుతున్నది అని కళాశాల అసోసియేట్ డీన్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

## సుకన్య సమృద్ధి యోజన ఖాతాలను వినియోగించుకోవాలి

గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక పోస్ట్ ఆఫీస్ నం దు శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బాలికల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా అన్ని పోస్ట్ ఆఫీస్ లో సుకన్య సమృద్ధి యోజన ఖాతాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వ హించడం జరిగింది. అందులో భాగంగా గాండ్లపెంట పోస్ట్ ఆఫీస్ పరిధిలో సుకన్య సమృద్ధి యోజన ఖాతాలపై అవగాహన పోస్ట్ ఆఫీస్ సిబ్బంది కల్పిం చడం జరిగింది. ఈ సందర్భంగా గాండ్ల పెంట ఎస్పీఎం నరసింహమూర్తి మాట్లాడుతూ సుకన్య సమృద్ధి యోజన పథ కాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించి పది సంవత్సరాలుఅయినా సందర్భంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. 10 సంవత్సరాల లోపు వయసు కలిగిన బాలికల పేరుతో ఖాతా తెరవచ్చని పేర్కొన్నారు . ఏడాది లో కనీసం 250 రూపాయల నుంచి 1,50,000 వరకు డిపాజిట్ చేసేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. బాలికకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత విద్య నిమిత్తం ఉపసంహ రించుకునే అవకాశం ఉంటుందని వెల్లడించారు. ఆర్.బి.ఐ ఆర్థిక అక్షరాస్య కౌన్సిలర్స్ వీర మారుతి , నారా యణ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసు కోవాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్లు గాయత్రి , భూషణ , నాగేంద్ర , బాబా ఫక్రుద్దీన్, సిబ్బంది , ఖాతాదారులు పాల్గొన్నారు.



## పరిటాల రవీంద్ర ఘాట్‌వద్ద నివాళుర్పించిన ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : దివంగత మాజీ మంత్రి, టిడిపి మాజీ రాష్ట్ర నాయకులు, రాయలసీమ ముద్దుబిడ్డ పరిటాల రవీంద్ర 20.వ వర్ధంతి శుక్రవారం రామగిరి మండలం వెంకటాపురంలో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు.ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు. యు రమణ.మాదిగ, పలువురు నాయకులు పరిటాల రవీంద్ర ఘాట్‌కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ పరిటాల రవీంద్ర పేదల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. కష్టం, ఆపదతో తన వద్దకు వచ్చిన ప్రజలకు తన వంతు సహాయ, సహాకారాలు అందించి మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు.

## ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులు చొరవ చూపాలి

### -ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబిలేసు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ఫిబ్రవరి 5న విజయవాడలోని ఐలాపూర్‌లోని కన్వెన్షన్ హాలులో ఫిబ్రవరి 5న ఏపీ ఎమ్మార్పీఎస్ జాతీయస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబిలేసు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎన్జీవో హోమ్‌లో ఏపీ ఎమ్మార్పీఎస్ జాతీయ సమావేశం పోస్టర్లను సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు ఆవిష్కరించి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలుగా ఉద్యమాలు చేపడుతున్న పోరాటాల ఫలితంగా సుప్రీంకోర్టు న్యాయ ధర్మాసనం ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెంటనే చొరవ చూపి, ఎస్సీ కమిషన్ రిజర్వేషన్ ఫలాలు మాదిగలకు అందించాలని కోరారు. ఏ,బి ,సి,డి వర్గీకరణతోనే మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం చేకూరుతుందని అయన అన్నారు. ఫిబ్రవరి 5న సమావేశంకు జిల్లా నలుమూలల నుంచి మాదిగలు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు ,పట్టణ అధ్యక్షులు ఓబులేసు ,రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచేపల్లి రామంజి, నరసింహుడు ,నక్క ఆంజనేయులు, ఆదిశేషు, సుమన్ ,మహాలక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానేత పరిటాల రవీంద్రకు ఘన నివాళులు

### - ఘాట్ వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల

మడకశిర, మేజర్ న్యూస్ :బలుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన గొప్ప వ్యక్తి గా చరిత్రలో పరిటాల రవీ నిలిచారాని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామం లో ఉన్న పరిటాల రవి ఘాట్ వద్ద వారు పూలమాల లు వేసి ఘనంగా ఆయనకు నివాళులు అర్పించారు. . అనంతరం పరిటాల సునీతమ్మ నివాసం లో పరిటాల కుటుంబాన్ని వారు పరామర్శించారు. అనంతరం పరిటాల రవి పేదల కోసం చేసిన పోరాటాలను వారు స్మరించుకున్నారు. రాయలసీమ అభివృద్ధి కోసం పరిటాల రవీంద్ర చేసిన అభివృద్ధిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దళితుడికి ఇచ్చిన అసైన్డ్‌భూమిని నకిలీ మిలటరీ పట్టా సృష్టించి అమ్మేశారు.?

### - పట్టా ఇచ్చిన అధికారులు, నకిలీ మిలటరి పట్టా పొందిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

### - బాధిత దళితుడికి న్యాయం చేయాలి -జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు నెరమెట్ల యల్లన్న

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వం దళితుడికి ఇచ్చిన అసైన్డ్ భూమిని రెవిన్యూ అధికారులు నకిలీ మిలటరీ పట్టా సృష్టించి అమ్మేసి, బాధిత దళితుడికి అన్యాయం చేశారని, ఈ విషయంలో విచారణ జరిపి న్యాయం చేయాలని జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి భ్యులు నెరమెట్ల యల్లన్న డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ కురుగుంట గ్రామ సర్వేనెం 314-1లో 5.0 ఎకరాల భూమిని ఎస్సీ కులానికి చెందిన పెద్ద పూరి చెన్నప్ప పేరుమీద అసైన్డ్ భూమిని, 1974లో డి పారం పట్టా,ట్టా పాసుపుస్తకాలను ప్రభుత్వం ఇచ్చిందనని, అప్పట్నుంచి ఇప్పటిదాకా ఆ కుటుంబ వారసులే ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ భూమి పై గతంలో ఖాదీ బోర్డు లో రూ.30 లక్షలు రుణం తీసుకోవడం జరిగిందని, మార్టి గేజ్ చేయడం జరిగిందని నాయకులు తెలిపారు. ఆ అప్పులు తీర్చాలని బాధిత భూమి పొందిన పెద్దపూరి చెన్నప్ప కుటుంబ సభ్యులు తహశీల్దార్, కలెక్టర్‌కు ఆర్జీ కూడా ఇచ్చారని, నిషేధిత జాబితా నుండి తొలగించి ఎన్వోసీ ఇవ్వాలని కోరారన్నారు. అయితే సాంకేతికపరమైన లోపంతో ఫైలు అక్కడే ఆగిపోయిందన్నారు. తర్వాత రెవెన్యూ అధికారులు సర్వే నంబర్ ,పట్టా నంబరు కనుక్కొని నకిలీ మిలిటరీ పట్టాను సృష్టించి రిజిస్ట్రేషన్ చేసి



అమ్మేశారని, ఒరిజినల్ అసైన్డ్ దారులైన పెద్ద పూరి చెన్నప్ప వారసులకు తెలియకుండా రిజిస్ట్రేషన్ కూడా చేశారన్నారు. ఈ భూమి విషయంలో దళితులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని, ఈ భూ కుంభకోణంలో పాల్గొన్న అధికారులందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోఆవలని, బోగస్ మిలిటరీ పట్టాదారుడు అయిన శ్రీనివాస్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని క్రిమినల్ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని నెరమెట్ల యల్లన్న డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆకులేడు ఓబులేషు ఎస్సీ ఎస్టీ ప్రధాన కార్యదర్శి మీనుగా రామాంజనేయులు భూ బాధితులు రవీంద్ర ఎరుకల సైన్యం పోల వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాలస్వామి కాలనీలో డ్రైనేజీ కష్టాలు

### - అయ్యా పంచాయతీ అధికారులారా మా కాలనీవాసుల కష్టాలు మీకు కనబడవా?





కొత్తచెరువు మేజర్ న్యూస్ : కానరాని స్వచ్ఛభారత్, ప్రభుత్వ ఆదేశాలు బే ఖతార్ రోడ్లపైకే మురికి నీరు కొత్తచెరువు మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, నిర్మాణాలు పూర్తి కాక సగంలో ఆగిపోవడంతో రోడ్లపై మురికి నీరు ఉప్పొంగిపొర్లడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో వేణుగోపాల్ స్వామి కాలనీ వీధుల్లో మట్టి రోడ్లు కావడంతో నివాసాల ముందు డ్రైనేజీ సౌకర్యం లేక మురుగునీరు రోడ్లపై పారుతోందని స్థానికులు వాపోతున్నారు. కాలనీ మధ్యలోనే నీళ్లు పేరుకుపోయి ఎక్కడికక్కడ మురికినీటి గుంతల్లా మారాయని వీటివల్ల దోమలు వృద్ధి చెంది, దుర్గంధంతో గ్రామాల్లో జ్వరాల బారిన పడుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆరోగ్యశాఖ అధికారులు , పరిసరాల పరిశుభ్రత పరిశీలించక పోవడంతో ప్రజలు అనారోగ్యానికి గురయ్యే విషయాన్ని ముందస్తుగా గుర్తించాల్సిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే విష జ్వరాలు, డెంగ్యూ, సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని, అనునిత్యం ఎవరో ఒకరు వ్యాధుల బారిన పడి ఉంటామని కాలనీవాసులు గోడు వెళ్ళబోసుకుంటున్నారు. ఎవరైనా మృత్యువాత పడితే తప్ప ఆరోగ్య శాఖ అధికారులు ఆ మురికి నీటిపై లార్వా నివారణ మందులు చల్లుతారే తప్ప గుంతలను పూర్తిగా మూసి వేయించే పరిష్కారం ఏ ఒక్క అధికారి, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎటువంటి ఫలితం లేకపోయింది అన్నారు. పత్రికలలో కథనాలు ప్రచురించినప్పుడు మాత్రం వైద్య చికిత్సలు అందిస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలమవుతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా పంచాయితీ అధికారులు, వైద్య శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి అపరిశుభ్రమైన నీరు రోడ్లపై పారకుండా శాశ్వతమైన పరిష్కారం చూపే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా బాలిక దినోత్సవం

లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని పిల్లిగుండ్ల కాలనీలో ఉన్న కేజీబీ వీ పాఠశాలలో ఐసిడిఎస్ సిడిఎస్ సూపర్వైజర్లు మంజుల శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా బాలిక దినోత్సవంను కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ నీలిమ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి సూపర్వైజర్లు లక్ష్మి మరియు మంజుల మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టే దిశగా మనం ముందుకు వెళ్లాలని, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైనంత ప్రయత్నం చేయాలని, బాల్య వివాహాలను జరగడానికి ప్రభుత్వ అధికారులకు తెలియజేస్తామని బాలికలకు విద్య, మెరుగైన ఆరోగ్య స్థితి మేలైన మహిళ జీవనస్థితిని కలిగించి ఆలస్యంగా వివాహం చేస్తే కష్టాలు లేని జీవితం ఉంటుందని, తెలియజేశారు. బాల్య వివాహాలు రద్దు చేయాలని తెలియజేశారు. అలా ఎవరైనా బాల్య వివాహాలు చేసినట్లయితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలికలందరి చేత మానవహారం నిర్వహించి ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## వైస్సార్సీపీ నాయకులు అధైర్య పడకండి

# ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తాం

### – వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్

మడకశిర, మేజర్ న్యూస్:వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు అధైర్యపడకుండా ఉండాలని రాబోయే రోజుల్లో ప్రతి వైస్సార్సీపీ కార్యకర్తలకు అండగా నిలబడతామని జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ తెలిపారు. మండల పరిధిలోని ఛత్రం పంచాయతీ ఈచ లెడ్డి గ్రామంలో వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో కార్యకర్తల ఆత్మీయ సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ హాజరయ్యారు. తొలు తగా కార్యక్రమానికి వచ్చిన ఆమెను స్థానిక నేతలు ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ కార్యక్రమం లో భాగంగా ఆమె మాట్లాడుతూ, ప్రజా సమస్యలకై వైస్సార్సీపీ నాయకులు నిరంతరం పోరా డుతూ, ప్రజలలో పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు., అదేవిధంగా కార్యకర్తలకు నాయకులు అండగా నిలుస్తూ వారిలో మనోధైర్యం నింపాలన్నారు. కార్యకర్తలు లేనిదే పార్టీ లేదని అటువంటి కార్యకర్తలను కాపాడుకో వాల్సిన బాధ్యత ప్రతి వైస్సార్సీపీ నాయకులపై ఉందని ఆమె తెలిపారు.రాబోయే రోజుల్లో కష్టపడిన ప్రతి కార్యకర్తకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. 2029 ఎన్నికలలో ముఖ్య మంత్రి గా జగన్ మోహన్ రెడ్డి ని గెలుచుకునే బాధ్యత ప్రతి వైస్సార్సీపీ నాయకులు అదేవిధంగా కార్యకర్తల పై ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి , జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి ,జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రటరీ కురుబ నరసింహమూర్తి,రాష్ట్ర కుచింటి వక్కలిగ అనుబంధ విభాగం అధ్యక్షులు రంగే గౌడ్ ,జిల్లా ఎస్సీ సెల్



అధ్యక్షులు నరసింహ మూర్తి , రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సత్యనారాయణ ,మడకశిర మండల్ కన్వీనర్ రామిరెడ్డి ,సర్పంచ్ చిన్నయ్య ,స్థానిక వైసీపీ యువ నాయకులు సికిందర్ గారు,మంజునాథ్ , రవిచంద్ర, అశ్వత్త , సిద్దు, చౌడప్ప, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు .



## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు



అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : అనంతపురం నగర శివారులోని కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డు లో ఉన్న పెట్రోల్ బంకు వద్ద రోడ్డు దాటుతున్న వృద్ధుడిని ద్విచక్ర వాహనంలో వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఢీకొనడంతో వృద్ధుడితోపాటు వారిద్దరికీ తీవ్ర గాయాల య్యాయి. ఈ ప్రమాదంలో కురుగుంటకు చెందిన శివకుమార్ అనే వృద్ధుడు గాయపడగ, ఉత్తరప్రదేశ్ కు చెందిన కార్మికులు ఉమేష్, సమీర్ ఇద్దరూ గాయపడ్డారు. గాయపడిన వారిని 10 సహాయంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పురపాలక సంఘం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నేడు శనివారం ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ శుక్రవారం ప్రకటన లో పేర్కొన్నారు.కావున ఈ సమావేశానికి కౌన్సిల్ సభ్యులు అందరూ హాజరుకావాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఈ కార్యక్రమానికి అక్రిడేషన్ ఉన్న ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు మాత్రమే హాజరు కావాలని ఆయన తెలిపారు.

## అక్కమ్మ గారి కొండపై నుండి దొర్లిపడ్డ రాళ్లు



తాడిమరి. మేజర్ న్యూస్ : తాడిమరి మండలంలోని భీమారాయనపేట సమీపంలో అక్కమ్మ గారి కొండపై నుండి హఠాత్తుగా రాళ్లు దొర్లి కిందికి వచ్చి పడ్డాయి అదృష్టవశాత్తు ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగలేదు రాళ్లపడ్డ సమయంలో కొండ కింద ఎవరూ లేరు అందువల్ల ఎటువంటి ప్రమాదము జరగలేదు దాదాపు మూడు రాళ్లకు పైగా పెద్దపెద్ద గుండ్లు కొండపై నుంచి దొరలొచ్చి కిందకు పట్టడంతో గ్రామస్తులు వెళ్లి ఆశ్చర్య వ్యక్తం చేస్తూ రాళ్లను చూసి వస్తున్నారు.

## నార్పలలో స్వర్గీయ పరిటాల రవీంద్ర వర్ధంతి



నార్పల,మేజర్ న్యూస్ :నార్పల మండల కేంద్రంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో స్వర్గీయ పరిటాల రవీంద్ర 20 వ వర్ధంతి వేడుకలను నిర్వహించినట్లు ఆకుల విజయ్ కుమార్ బాబు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల వారికి అండగా నిలిచిన ఆయుధం, పేదల హక్కులను కాపాడిన ధైర్యం స్వర్గీయ పరిటాల రవీంద్ర అని తెలియజేశారు. నార్పల టిడిపి పార్టీ కార్యాలయంలో స్వర్గీయ పరిటాల రవీంద్ర చిత్ర పటానికి పూలమాల వేసి నివాలర్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.